వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 08 జూన్ 2023

## విద్యుత్తు సబ్‌స్టేషన్ ఉన్నా సరఫరా ఘోరం

రాజంపేట అర్బన్, జూన్ 7 ప్రభాతవార్త



దళితవాడ పక్కనే 132కెవి సబ్‌స్టేషన్ ఉన్నా పదే పదే విద్యుత్తు అంతరాయాలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎడిఇ సురేంద్రనాథ్‌ను కలిసి తమగోడు వెలిబుచ్చారు. 3 రోజులుగా నిద్రలేని రాత్రులు గడిపామని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఎక్కువైందని పేర్కొన్నారు. రాజంపేట పట్టణానికి ఇచ్చే 24 గంటల విద్యుత్తును తమకు కూడా ఇవ్వాలని ఎడిఇకి విజ్ఞప్తి చేశారు. విద్యుత్తు అంతరాయాన్ని నివారించేందుకు చర్యలు తీసుకోవాలని ఎడిఇని కలిసి స్థానికులు కోరారు. ఎడిఇకి వినతిపత్రం అందజేసినవారిలో ఎం.నరసింహులు, పి.హరిక్రిష్ణ, పి.పెద్దనరసింహులు, బి.సుధాకర్, నాగభూషణం, వెంకటయ్య, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బందిపై ఫిర్యాదులు రుజువైతే చర్యలు

మద్యం డిపో ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ శాస్త్రి

పీలేరు. జూన్ 7 ప్రభాతవార్తః



పీలేరు ప్రభుత్వ మద్యం దుకాణాలలో పనిచేస్తున్న సిబ్బంది మీద తప్పుడు ఫిర్యాదులు చేయవద్దని మద్యం ప్రియులకు చిత్తూరు మద్యం డిపో ఇన్‌స్పెక్టర్ రామకష్ణ శాస్త్రి సూచించారు. బుధవారం పీలేరు పట్టణంలో వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనికీచేశారు. ఈసందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ మద్యం ప్రియులు అనవసరంగా మద్యం దుకాణా లలో పనిచేసే సిబ్బందిపై తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని వారు ఇచ్చిన ఫిర్యాదులపై మేము విచారణ జరిపితే అవి రుజువైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలి పారు. ఈ తనిఖీలలో ఆయన వెంట వెరిఫికేషన్ ఆఫీసర్ నాగరాజు, రాజ శేఖర్‌రెడ్డి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# రాయలసీమకు పరిశ్రమల వెల్లువ

**- నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపుతాం - టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**






కడప వైద్యవిభాగం, జూన్ 7, ప్రభాతవార్త:

రాయలసీమకు పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపుతామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. బుధవారం కడప నగరంలోని చిన్నచౌకు బైపాస్‌లో ఏర్పాటు చేసిన మిషన్ రాయలసీమ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో గత నాలుగు సంవత్సరాల నుంచి ఒక్క పరిశ్రమ కూడా రాయలసీమకు రాలేదని నిరుద్యోగ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని ఆయన తెలిపారు. రాయలసీమ ప్రజలపై ఒక బాధ్యత పెడుతున్నానని వైసీపీ ఎమ్మెల్యేలను 40 మందికి పైగా గెలిపించారని అదే విధంగా రాబోయే ఎన్నికల్లో టీడీపీ తరపున అదే సంఖ్యతో టీడీపీ ఎమ్మెల్యేలను గెలిపించాలని ఆయన కోరారు. తెదేపా చిత్తశుద్ధితో పని చేస్తుందని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని రకాలుగా అన్ని వర్గాల ప్రజలు చాలా నష్టపోయారని సూచించారు. కర్నూలుకు లక్ష్మారి గ్రామం చెందిన రైతు జెట్టి వీరేష్ తమ గ్రామాల్లో వేసి ఇళ్లకు తాళాలు వేసి పని కోసం పట్టణాలకు వెళ్తున్న పరిస్థితి వచ్చిందని వ్యవసాయ భూమి ఉన్నప్పటికీ వాటికి సరైన నీటి వసతి లేక వలస వెళ్లాల్సి వస్తోందని పక్కనే తుంగభద్రా నది పారుతున్నా ప్రయోజనం లేదని మంత్రాలయం నియోజకవర్గంలో నిరుద్యోగ వ్యవస్థ ఎక్కువగా ఉందని ఉపాధి కల్పించాలని కోరగా అందుకు బదులుగా లోకేష్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుస్తుందని లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, అదే విధంగా కూలీలను వలస కూలీలకు ఫుల్‌స్టాప్ పెడతామని పని కల్పిస్తామన్నారు. ప్రొద్దుటూరు ఎనియోజకవర్గం నుంచి భర్త చనిపోయిన గౌరీ అనే మహిళ తన భర్త ఉద్యోగం కావాలని వెళ్లగా ఎమ్మెల్యే రూ.5లక్షలు డిమాండ్ చేశారని ఇచ్చే స్థితి లేక తమ కుటుంబం రోడ్డు మీద పడిందని మొర పెట్టుకోగా ఓపిక పట్టండి ఉద్యోగం ఇప్పించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ విధంగా రాయలసీమలోని ప్రతి నియోజకవర్గం నుంచి వవారు పడుతున్న ఇబ్బందులు, సమస్యలు తెలిపారు. అందుకు బదులుగా నారా లోకేష్ ఇచ్చేది వచ్చేది తెదేపా ప్రభుత్వంలో అని అన్ని రకాల వర్గాల ప్రజలకు, అందరికీ న్యాయం చేస్తామని టీడీపీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ప్రభుత్వంపై వ్యతిరేకంగా పోరాడిన వారిపై హత్యలు చేయడం వారిపై కేసుల్లో ఇరికించి జైలుకు పంపడం ప్రస్తుత ప్రభుత్వం చేస్తోందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు దర కల్పిస్తామని మధ్యధలారులు లేకుండా ప్రభుత్వమే



ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తుందని సూచించారు. రాయలసీమలో ప్రజల కన్నీరు తుడిచి పెద్దఎత్తున ప్రాజెక్టులు, పరిశ్రమలు తెస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సభ్యులు పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి, నాయకులు టీడీపీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, హరిప్రసాద్, కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడినడ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## జలం ఒడిసి పడితేనే ప్రతిఫలం

**భూగర్భ జలాల పెంపుదలకు వ్యూహాత్మక ప్రణాళికతో ముందుకెళ్లాలి**

**జలశక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ ప్రకాష్ కిచి**

రాయచోటి, జూన్ 7 ప్రభాతవార్త :

జలం ఒడిసి పెడితేనే ప్రతిఫలం అని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అన్నారు. బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అన్నమయ్య జిల్లాలో జలశక్తి అభియాన్ కింద చేపట్టిన కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జలశక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ ప్రకాష్ కిచి, కేంద్ర ప్రభుత్వ గ్రౌండ్ వాటర్ బోర్డు సైంటిస్ట్ అతర్వా పవార్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న జల శక్తి అభియాన్ ద్వారా నీటి వనరుల సేకరణ, వాటర్ మేనేజ్మెంట్ సిస్టం, డ్రిప్ ఇరిగేషన్, వాటర్ కన్జర్వేషన్, ఫారం పాండ్‌లు, చెరువులు, చెక్‌డ్యామ్‌లు, అమృత్ సరోవర పథకం, నీటి ఆధారిత వ్యవసాయం, హార్టికల్చర్, నీటిపారుదల, మరియు నీటి నిర్వహణ తదితర జిల్లాలోని ప్రధాన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ జలశక్తి అభియాన్ సెంట్రల్ టీంకు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అలాగే చెరువులు, డ్రిప్ ఇరిగేషన్ సిస్టం, చెరువు పునరుద్ధరణ, పైప్లైన్, పనులు నాణ్యత, నిధులు మంజూరు, జల్ శక్తి అభియాన్ కింద వర్షపు నీటి సంరక్షణ మరియు భూగర్భ జలాలను పెంచడం ద్వారా వర్షపు నీటిని సంరక్షించే చర్యలను అమలు తదితర వాటిపై జిల్లా ఉన్నత అధికారులు కేంద్ర బృంద సభ్యులకు వివరించారు. అదేవిధంగా జలశక్తి



అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ ప్రకాష్ కిచి, కేంద్ర ప్రభుత్వ గ్రౌండ్ వాటర్ బోర్డు సైంటిస్ట్ అతర్వా పవార్ లు మాట్లాడుతూ.... భూగర్భ జలాల పెంపుదలకు వ్యూహాత్మక ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ప్రతి నీటి బొట్టు ఎంతో అమూల్యమైనదని, వర్షపు నీటిని కాపాడుకుంటూ మున్ముందు నీటికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలన్నారు. నీటిని సమృద్ధిగా కాపాడాలని దీనికి అధికారులందరూ సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. రాబోయే తరాలకు నీటిని అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ జాయింట్ కమిషనర్ శివప్రసాద్, డ్వామా పిడి మద్దిలేటి, ఇరిగేషన్ శాఖ జిల్లా అధికారి కృష్ణమూర్తి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ ప్రసన్నకుమార్, మైక్రో ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా, పారదర్శకంగా జగన్ పాలన

**- జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ లబ్ధి**

**- ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి**

గాలివీడు, జూన్ 07ప్రభాతవార్త:

ఆదర్శంగా, పారదర్శకంగా సిఎం జగన్‌పాలన సాగుతోందని వైఎస్సార్‌సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం గాలివీడు మండలం తూముకుంట గ్రామంలో రెండవ రోజు ఉదయం 6 గంటలకే గడప గడపకు మన ప్రభుత్వంను ప్రారంభించారు. తూముకుంట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకాంత్‌రెడ్డి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరించారు. సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ ప్రవేశపెట్టిన నవరత్న పథకాలుతో సకల జనుల సంక్షేమం జరుగుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందనా న్నరు. ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రంవైపు చూస్తునా న్నయన్నారు. తూముకుంట గ్రామంలోని అన్ని పల్లెల్లో శ్రీకాంత్‌రెడ్డి రాకతో ఊరూరా పండుగ వాతావరణం, ఉత్సాహ భరిత వాతావరణం నెలకొంది. ప్రతి ఇంటా ఘన స్వాగతాలు, ఆత్మీయ ఆదరణ, అప్యాయతతో కూడిన పలుక



రింపులుతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగుతోంది. గడప గడపనా శ్రీకాంత్‌రెడ్డికి జనం నీరాజనాలు పలికారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రజలుతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మిట్టపల్లి యధుభూషణ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ విశ్వనాథరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ నాగభూషణ్‌రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ ఖాదర్ మొద్దీన్, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాగుల చెరువులో ఆక్రమణలు తొలగించేనా?

**హద్దులు ఏర్పాటు చేస్తున్న అధికారులు - రెండు రోజులుగా జేసీబీతో పనులు**

**ఆక్రమించిన వారి పరిస్థితి ఏమిటి? - తొలగిస్తారా? ఉంచుతారా?**

**ఆక్రమణదారులపై ఉక్కుపాదం మోపుతారా?**

బద్వేలు, జూన్ 07 ప్రభాతవార్త :

పట్టణ నడిబొడ్డున ఉన్న నాగుల చెరువు ఆక్రమణలు పూర్తి స్థాయిలో తొలగిస్తారా? లేక బడా బాబులకు వెసులుబాటు కల్పిస్తారా? ఆక్రమణదారులకు అధికారులు అండగా ఉంటారా? అనేది త్వరలో తేలనుంది. నాగుల చెరువు ప్రక్షాళన కోసం రెవిన్యూ, నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేశారు. ఎక్కడ హద్దులు ఏర్పాటు చేశారో అక్కడ అంతా జేసీబీ సహాయంతో రెండు రోజులుగా పనులు చేయిస్తున్నారు. చెరువుకు తూర్పు, ఉత్తర భాగంలో పనులు వేగంగా జరుగుతున్నప్పటికీ, పడమర, దక్షిణ భాగంలో ఎక్కువగా ఆక్రమణలు ఉన్నందున అక్కడికి వచ్చేసరికి ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి. నాగుల చెరువులో కోట్ల రూపాయలు విలువైన స్థలాలు ఆక్రమించడమే కాకుండా క్రయ, విక్రయాలు జరిపిన సంఘటనలు ఉన్నాయి. మరి కొంత మంది ఏకంగా నిర్మాణాలు చేపట్టారు. చెరువుకు పడమర భాగంలో ఒక మిల్లు యజమానితో పాటు మరి కొంత మంది భారీ ఎత్తున నిర్మాణాలు చేపట్టారు. ఇప్పుడు ఏర్పాటు చేసిన హద్దుల ప్రకారం పూర్తిగా తొలగిస్తారా? లేక మొదటగా నాగుల చెరువు చుట్టూ ఏర్పాటుచేసిన హద్దుల ప్రకారం జేసీబీతో అన్నీ పగలగొడతారా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. తూర్పు, ఉత్తర భాగంలో ఎలాంటి నిర్మాణాలు లేనందున వేగంగా పనులు చేస్తున్నారు. భవిష్యత్తులో నాగుల చెరువు రూపురేఖలే మార్చే విధంగా అధికారులు ప్రణాళికలు రూపొందించినప్పటికీ ఈ ఆక్రమణలు పూర్తి స్థాయిలో అడ్డొచ్చే ప్రమాదం లేకపోలేదు. వీటన్నింటిని ఒక ప్రణాళిక ప్రకారం తొలగిస్తారా? లేక ఆక్రమణదారులందరికీ నోటీసులు జారీ చేస్తారా? అనేది తేలాల్సి ఉంది. ఇప్పటికే కృష్ణ మందిరం ప్రక్కన ఒక రియల్టర్ అతనికి ఉన్న భూమిని వెనుక భాగంలో 70 సెంట్లకు పైగా ఆక్రమణకు పాల్పడ్డారు. వాటి విలువ రూ.7 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అతనికి ఉన్న రిజిష్టర్ భూమికి వెనుక భాగంలో ఉన్న చెరువు స్థలాన్ని కలుపుకొని నిర్మించుకోవాలని ప్రయత్నాలు జరుగుతున్నా గత కొద్ది నెలలుగా రెవిన్యూ అధికారులు చూస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు చేపట్టలేదు. అంతే కాకుండా ఈ మధ్య కాలంలో నిర్మాణాలు చేపట్టేందుకు రాళ్లు తోలి గుట్టుచప్పుడు కాకుండా నిర్మాణాలు చేపడుతున్నట్లు సమాచారం. రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఇవన్నీ తెలిసినా కూడా ముడుపులు తీసుకొని మౌనంగా ఉన్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే పలు మార్లు ఆక్రమించే ప్రయత్నం చేపట్టినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోగా పత్రికల్లో వచ్చిన వెంటనే తూతూ మంత్రంగా వెళ్ళి రావడం జరుగుతుంది తప్ప కఠిన చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారు. దీనిని బట్టి చూస్తుంటే దక్షిణ భాగంలో కృష్ణ మందిరం ప్రక్కన గల కోట్ల రూపాయలు విలువైన చెరువు స్థలాన్ని పూర్తిగా ఆక్రమణదారులు తమ కబంద హస్తాల్లో ఉంచుకున్నారు. దీనికి తోడు ప్రక్కనే సిమెంట్ బ్రిక్స్ తయారుచేసే వ్యక్తి గత కొన్ని నెలలుగా చెరువు స్థలం ఆక్రమిస్తున్నా కూడా అధికారులు చర్యలు తీసుకోలేదు. ఇలా ఒకరు కాదు, అనేక మంది చెరువు స్థలంపై కన్నేసి ఆక్రమణలకు పాల్పడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. దీనిపైన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.



చెరువు స్థలాన్ని ఆక్రమించేందుకు రాళ్లు తోలి సిద్దం చేసిన దృశ్యం, ఉత్తర భాగంలో జేసీబీతో పనులు చేయిస్తున్న దృశ్యం.

## జలశక్తి అభియాన్ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- జాయింట్ కమిషనర్ శివప్రసాద్**

ఓబులవారిపల్లె, జూన్ 7, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలశక్తి అభియాన్ సెంట్రల్ పథకాన్ని రైతులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాన్ని పొందాలని జాయింట్ కమిషనర్ శివప్రసాద్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని చిన్నఓరంపాడు పంట పొలాల్లో నిర్వహించిన జలశక్తి మిషన్ బోర్వెల్ రీఛార్జి స్ట్రక్చర్‌ను ఆయన పరిశీలించారు. అంతేకాకుండా ఇంకుడు గుంతల వల్ల ఉపయోగాలు, కందకాల లాభాలు, పంట పొలాల్లో గట్లు తదితర వివరాలను పనులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు లబ్ధి పొంది అన్ని పథకాలను రైతులు



సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ ఎంసీ మద్దిలేటి, ఏపీడీ ప్రతాప్, ఈసీ వెంకటేశ్వర్లు, టెక్నికల్‌అసిస్టెంట్లు విశ్వనాథ్, శ్రీహరి, అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి మార్కెట్‌లో ఉన్న ధరకే రైల్వేకోడూరులో మామిడికాయలను కొనుగోలు చేయాలి

**రైల్వే కోడూరు మామిడి కాయల సప్లయర్స్‌కు కలెక్టర్ గిరీష పి.ఎస్. ఆదేశాలు**



రైల్వేకోడూరు, జూన్ 7 ప్రభాతవార్త :

తిరుపతి మార్కెట్లో మామిడికాయలను ఏ రేటుకు కొనుగోలు చేస్తారో రైల్వే కోడూరులో కూడా అదే ధరకు కొనుగోలు చేయాలని కలెక్టర్ గిరీష పి.ఎస్ రైల్వే కోడూరు మామిడి కాయల సప్లయర్స్‌ను ఆదేశించారు. రైల్వే కోడూరులో మామిడికాయలకు సరైన ధర లభించడం లేదని అసలే అకాల వర్షాలు, ఈదురు గాలులతో ఇప్పటికే పంటను నష్టపోయిన మామిడి రైతులు మార్కెట్‌కు తరలించిన మామిడికాయలకు సప్లయర్స్ సరైన ధరను చెల్లించకపోవడంతో తీవ్రంగా నష్టపోతూ ఇబ్బందులకు గురవుతున్నారన్న విషయాన్ని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి మంగళవారం కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు కలెక్టర్ వెంటనే స్పందించి బుధవారం రాయచోటి కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్, జిల్లా ఉద్యాన అధికారి, మార్కెటింగ్ ఎడి, రైల్వే కోడూరు మామిడి కాయల సప్లయర్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ఉత్పత్తులకు సరైన ధరను చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు. మామిడికాయలకు తిరుపతిలో నేడు ఏ రేటు ఉంది, కోడూరులో ఎంత రేటు చెల్లిస్తున్నారని ప్రశ్నించగా... తిరుపతిలో నేడు మామిడి కిలో రూ.12 ఉండగా.. రైల్వే కోడూరులో కిలోకు రూ.10 చెల్లిస్తున్నట్లు అధికారులు కలెక్టర్కు వివరించారు. ఇందుకు కలెక్టర్ స్పందిస్తూ.. తిరుపతి మార్కెట్లో చెల్లిస్తున్న విధంగానే కోడూరులో కూడా కిలో మామిడికాయలను రూ. 10 నుంచి రూ.12లకు కొనుగోలు చేయాలని మామిడి సప్లయర్స్ ను ఆదేశించారు. ఇందుకు సప్లయర్స్ తమ అంగీకారం తెలియజేశారు. ఎవరైనా రూ.12 కంటే తక్కువ ధరను చెల్లించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అలాగే ఈ విషయంలో రైతులకు, మిగిలిన సప్లయర్స్ కు రేటు పెంచిన విషయాన్ని తెలియజేయాలని ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులకు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి రవిచంద్ర రాజు, మార్కెటింగ్ శాఖ ఏడి త్యాగరాజు, రైల్వే కోడూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుబ్బరామరాజు, సింగిల్ విండో ఛైర్మన్ సుదర్శన్ రాజు, కోడూరు మార్కెట్ మామిడికాయల సప్లయర్స్ తదితరులు పాల్గొన్నారు.

## భర్తపై పెట్రోల్‌పోసి నిప్పటించిన భార్య

**చికిత్సలు పొందుతూ మృతి**

మదనపల్లెక్రైం, జూన్ 7 ప్రభాతవార్త :



మృతిచెందిన శ్రీధర్ (ఫైల్‌ఫోటో)

వందేళ్లు సంతోషంగా కలిసిమెలసి వుండాల్సిన ఓ జంట ఘర్షణల కారణంగా కట్టుకున్న భార్య, భర్తపై పెట్రోల్‌పోసి నిప్పటించిన సంఘటన మంగళవారం రాత్రి కురబలకోట మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. కురబలకోట మండలం తెట్టు పంచాయితీ పూజారోళ్లపల్లిలోకి చెందిన శ్రీధర్ (40) 17 సంవత్సరాలు పాటు మిలటరీలో పనిచేసి 3 సంవత్సరాల క్రితం రిటైర్డ్ అయ్యాడు. ఇతను 18 సంవత్సరాల క్రితం ఆదే వూరికి చెందిన వెంకటరమణ, జయమ్మ దంపతుల కుమార్తె మమతను ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు కుమారులు లక్కి (14), దీపక్ (12)లు వున్నారు. కొంతకాలం పాటు సవ్యంగా సాగిన వీరి కాపురంలో తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో మంగళవారం రాత్రి భార్యభర్తలు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణ సమయంలో మమత, భర్త శ్రీధర్‌పై పెట్రోల్‌పోసి నిప్పటించింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన శ్రీధర్‌ను మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా వుందని వైద్యులు బెంగళూరుకు రెఫర్ చేశారు. దీంతో అతన్ని బెంగళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతదేహంను శవపరీక్షల నిమిత్తం జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతుడి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాలుకా సిఐ శివాంజనేయులు తెలిపారు.

## కడపకు మెంటల్ కాలేజ్ మంజూరు

**116 పోస్టులు కేటాయింపు - మంత్రివర్గ సమావేశంలో ఆమోదం**

**అందుబాటులోకి వస్తే వైజాగ్‌కు వెళ్లాల్సిన అవసరమే లేదు**

**సిఎం నిర్ణయం పట్ల సర్వత్ర హర్షం**

రాజంపేట అర్బన్, జూన్ 7 ప్రభాతవార్త

సిఎం సొంత జిల్లాకు ప్రత్యేకంగా మెంటల్ కాలేజ్ మంజూరైంది. ఈ మేరకు బుధవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో కడప మానసిక వైద్యశాలకు 116 పోస్టులు మంజూరు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అందుబాటులో ఉన్న సమాచారం మేరకు కడప రిమ్స్ ప్రాంగణంలో మానసిక విభాగం ప్రత్యేకంగా ఉంది. హెచ్ఒడిగా డాక్టర్ వెంకటరాముడు ఉన్నారు. గత కొంతకాలంగా మానసిక వైద్యశాల కడపలో ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ఎంపి అవినాష్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, కడప ఎమ్మెల్యే అంజాద్‌బాషా, రాయచోటి ఎమ్మెల్యే చీఫ్‌విప్‌గా ఉన్నప్పటి నుంచి పలుమార్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాదులో యర్రగడ్డ, వైజాగ్‌లో మాత్రమే మానసిక వైద్యశాలలు ఉన్నాయి. విభజన తర్వాత యర్రగడ్డ తెలంగాణకే పరిమితమైంది. రాష్ట్రంలో వైజాగ్ మానసిక వైద్యశాల ఉన్నా రాయలసీమ వాసులకు నెల్లూరు, ఒంగోలు జిల్లాల నుంచి వెళ్లాలంటే దూరం కావడం కష్టతరంగా ఉండేది. ఈ మేరకు ఈ విషయాలన్ని సిఎంకు వివరించారు. ముగ్గురు ప్రజాప్రతినిధులు సిఎంకు కడపలో మానసిక వైద్యశాల ఏర్పాటుకు సంబంధించి అవసరమైన నివేదికను పంపారు. కడప హెచ్ఒడి డాక్టర్ వెంకటరాముడు ఈ మేరకు 100 పడకల మెంటల్ ఆసుపత్రికి అవసరమైన పోస్టులకు సంబంధించి నివేదిక పంపారు. ఈ నివేదికను పరిశీలిస్తే ఒక సూపరింటెండెంట్ పోస్టు, ముగ్గురు ప్రొఫెసర్లు, ముగ్గురు అసోసియేట్ ప్రొపెసర్‌లు, ముగ్గురు అసిస్టెంట్ ప్రొపెసర్లు, ఒక మత్తు డాక్టర్, ముగ్గురు సీనియర్ అసిసెంట్ డాక్టర్లు, పరిపాలనకు సంబంధించి ముగ్గురు సిఎస్ఆర్ఎంఒలు, ఇద్దరు క్లినికల్ సైకాలజిస్టులు, నర్సింగ్ సూపరింటెండెట్ ఒకరు, స్టాప్‌నర్సు పోస్టులు 20, హెడ్‌నర్సు పోస్టులు 15, ఎంఎన్ఒలు 25, ఎఫ్ఎన్ఒలు 25 పోస్టులు అవసరమని నివేదిక పంపారు. ఈ మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన 116 పోస్టులకు సంబంధించి జిఒ వెలువడితే కాని ఎన్ని పోస్టులు మంజూరైంది స్పష్టత కాదు. అధికారికంగా సమాచారం. అందితేగాని పూర్తి వివరాలు తెలియవని హెచ్ఒడి డాక్టర్ వెంకటరాముడు పేర్కొన్నారు. కడపలో మానసిక వైద్యశాలకు ప్రత్యేకంగా 116 పోస్టులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు

**లక్కిరెడ్డిపల్లె, జూన్ 7, ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులేషన్, సీపీఎస్ రద్దు చేస్తూ ప్రభుత్వ పెన్షన్ బిల్లు ఆమోదించినందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ఎన్జీవో సంఘం ఉపాధ్యక్షుడు ప్రసాద్ యాదవ్ ఉద్యోగ సంఘాల తరుపున సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యూనివర్సిటీ నాన్ టీచింగ్ సిబ్బందికి సొసైటీలో పని చేసే ఉద్యోగుల పదవీ విరమణ వయసు 60 నుంచి 62 వరకు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అలాగే వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు జీరో వన్ జీరో పద్ధతి ద్వారా జీతాలు చెల్లించే నిర్ణయం 6 11 పీఆర్సీ బకాయిలు తంతు ప్రకారం నూతన జిల్లా కేంద్రంలో ఇంటి అద్దె 12 నుంచి 16శాతం పెంచుతూ క్యాబినెట్ ఆమోదించడం హర్షించదగ్గ విషయమన్నారు. ముఖ్యమంత్రి ఉద్యోగులకు న్యాయం చేశారని ఉద్యోగ సంఘాల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ డిమాండ్లు సాధించిన రాష్ట్ర ఎన్జీవో అధ్యక్షులు బండి శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి కె.వి.శివారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు.

## కొండాయపల్లెలో లోకేష్‌కు ఘన స్వాగతం..

**కడప వైద్యవిభాగం, జూన్ 7, ప్రభాతవార్త:**



తెదేపా నాయకులు నారా లోకేష్‌కు నగరంలోని కొండాయపల్లెలో ఎన్టీఆర్ విగ్రహ వ్యవస్థాపకులు మన్నెం చలపతి రావు ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. లోకేష్‌కు పూలమాలలతో మేళ తాళాలతో స్థానిక మహిళలు హారతి పట్టి తిలకం దిద్ది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ కడప నగరంలో తనకు లభించిన అపూర్వ స్వాగతం మరిచిపోలేనిదని అన్నారు. తెదేపా అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయడమే తమ ముందున్న ఏకైక లక్ష్యమన్నారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని స్థాపించిన మన్యం చలపతి రావును ప్రత్యేకంగా అభినందించారు. మీరు చూపించిన ఆధరాభిమానాలు మరిచిపోలేనని లోకేష్ వారితో అన్నారు. అనంతరం చలపతిరావు మాట్లాడుతూ తాము తొలి నుంచి కూడా ఎన్టీఆర్ అభిమానులమని పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నామన్నారు. అనంతరం స్థానిక సమస్యలను పరిష్కరించాలని, అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించాలని వినతిపత్రాన్ని లోకేష్‌కు అందజేశారు. సావధానంగా నిన్న లోకేష్ తప్పకుండా అందజేశారు. సావధానంగా విన్న లోకేష్ తప్పకుండా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపాలో నాయకులు జి.మన్మోమన్‌రెడ్డి, 49వ డివిజన్ కార్పొరేటర్ ఉమాదేవి, మన్యం భవాని శంకర్, నాగేంద్ర, మహిళలు వెంకటసుబ్బమ్మ, సునీత, మల్లేశ్వరమ్మ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రలో టీడీపీ ప్రధాన కార్యదర్శి కిశోర్‌కుమార్‌రెడ్డి

**కలికిరి, జూన్ 7, ప్రభాతవార్త:**



కడప జిల్లాలో జరుగుతున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రలో బుధవారం టీడీపీ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తన అనుచరులతో యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. అనంతరం తనకు కడపలో జరిగిన మిషన్ రాయలసీమ కార్యక్రమంలో పాల్గొని రాయలసీమకు కావాల్సిన సదుపాయాలపైన నారా లోకేష్‌తో కిశోర్ కుమార్‌రెడ్డి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు టీడీపీ కురబసంఘం కన్వీనర్ జనార్ధన గౌడ్, రాజంపేట పార్లమెంట్ టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వాసులూరి చంద్రశేఖర్, టీడీపీ సీనియర్ నాయకులు వాటర్ షెడ్ రవి, గుర్రంకొండ టీడీపీ నాయకులు మురళీ, పలువురు పాల్గొన్నారు.

## మండలంలో కార్యదర్శులు బదిలీ

**కలికిరి, జూన్ 7, ప్రభాతవార్త:**

కలికిరి మండలంలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు కార్యదర్శులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మండలంలోని గుట్టపాలెం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గోపిని పారపట్ల పంచాయతీ కార్యదర్శిగానూ, మర్రికుంటపల్లె పంచాయతీ కార్యదర్శి తిమ్మారెడ్డిని గుట్టపాలెం పంచాయతీ కార్యదర్శిగా, మేడికుర్తి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రమేష్‌బాబును వాల్మీకిపురం మండలం ముర్రేవాండ్లపల్లె పంచాయతీ కార్యదర్శిగా ప్రభుత్వం బదిలీ చేసింది. నిమ్మనపల్లె మండలం రాచవాటివారిపల్లె పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గాయత్రిని మర్రికుంటపల్లె పంచాయతీ కార్యదర్శిగా కలెక్టర్ గిరీష నియమించారు. వాల్మీకిపురం మండలం ముర్రేవాండ్లపల్లె పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న మయూరిని మేడికుర్తి పంచాయతీ కార్యదర్శిగా నియమించడం జరిగింది.

## హౌస్‌మెయిడ్ మహిళలకు భారత రాయబార కార్యాలయ అగ్రిమెంటు తప్పనిసరి


**కడప కార్పొరేషన్, జూన్ 7, ప్రభాతవార్త:**



కువైట్‌కు వచ్చే హౌస్ మెయిడ్ మహిళలకు భారత రాయబార కార్యాలయ అగ్రిమెంటు తప్పనిసరి అని ఏపీ ఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ బీహెచ్ ఇలియాస్ పేర్కొన్నారు. ఫాహిల్ ప్రాంతంలో హౌస్ మెయిడ్ ఆఫీసుల సంఘం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఏపీ ఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ బీహెచ్, వైఎస్ఆర్ సీపీ కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి హాజరై ప్రసంగించారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మార్గదర్శకత్వంలో ఛైర్మన్ మేడపాటి వెంకట్ ఆధ్వర్యంలో సీఈవో హేమలత సలహాలు, సూచనలు తీసుకుంటూ ప్రవాసాంధ్రుల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కరోనా విపత్కర పరిస్థితులలో ఎన్ఆర్ఐలకు ఉచిత క్వారన్‌టైన్ జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రవాంధ్ర భరోసా బీమా 3 సంవత్సరాలకు కేవలం రూ.550 చెల్లించి నమోదు చేసుకోవాలని కోరారు. కువైట్, ఇండియాలో ప్రమాదం కారణంగా మరణించిన, శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి బీమా వలన వారి కుటుంబాలకు ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి రూ.10లక్షలు అందుతుందన్నారు. అనారోగ్యానికి గురైన వారికి అసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ.లక్ష వరకు రీఫండ్ చేసుకోవచ్చన్నారు. హౌస్ మెయిడ్ కార్యాలయ సంఘం నేతలు షా హుసేన్, శ్రీనివాసు, జి.ఎస్.కుమారి, శివ కుమార్ మాట్లాడుతూ పీసీసీ ఆలస్య సమస్యలు పరిష్కరించిన ఏపీ ఎన్ఆర్టీఎస్ ఛైర్మన్ వెంకట్ మేడపాటికి దన్యవాదాలు తెలిపారు. మహిళా వీసాకు రూ.35,400 ఖర్చు అవుతుందని తెలిపారు. మెడికల్ ఫెయిల్ కారణంగా కువైట్‌కు రాలేకపోయిన మహిళలకు ఫీజు తిరిగి చెల్లించడం లేదని బాధను వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హౌస్ మెయిడ్ ఆఫీసు సంఘం సయ్యద్ కరీముల్లా, ప్రేమకుమారి, లక్ష్మీపతి రాజు, జాన్‌సేన్, వైఎస్ఆర్‌సీపీ కువైట్ కో కన్వీనర్ గోవిందు నాగరాజు, సలహాదారులు నాగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, రహమతుల్లా, ఏపీఎన్ఆర్టీఎస్ ప్రొవిజనల్ కోఆర్డినేటర్లు లక్ష్మీ ప్రసాద్, ఎన్‌పీ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## ఉర్దూ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థుల నమోదు

**కడప కార్పొరేషన్, జూన్ 7, ప్రభాతవార్త:**



కడప నగరపాలక సంస్థ పరిధిలోని బుచ్చర్‌వీధి ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల నమోదు కార్యక్రమం చేపట్టినట్లు 28వ డివిజన్ కార్పొరేటర్ షేక్ ఆరీఫుల్లా బాషా తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ముహమ్మద్ దావూద్‌లతో కలిసి బుధవారం ఉదయం కటికవీధి, బండ్లమిట్ట వీధుల్లో ఇంటింటికి తిరిగి విద్యార్థులను నమోదు చేస్తూ కరపత్రాలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. అడ్మిషన్లు ప్రారంభమయ్యాయన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సౌకర్యాలను పొందేందుకు పిల్లలను చేర్పించాలని కోరారు. ఉర్దూ, ఇంగ్లీష్, తెలుగు, హిందీ భాషలలో గుణాత్మక విద్య, అమ్మఒడి పథకం, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, యూనిఫాం, షూస్, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఉచిత సౌకర్యాలు పొంది నయా పైసా ఖర్చు లేకుండా పిల్లలను చదివించుకోవాలని తల్లిదండ్రులను కార్పొరేటర్ ఆరీఫుల్లా బాషా తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముహ్మద్‌దావూద్, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## శ్రీవేణుగోపాల్‌స్వామి విగ్రహ ప్రతిష్ట

**రామసముద్రం, జూన్ 7 ప్రభాతవార్త :**



మండలంలోని కుదరుచీమనపల్లె పంచాయితీ మిట్టయంబాడిలో నూతనంగా శ్రీ రుక్మిణి సమేత వేణుగోపాల్‌స్వామి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. బుధవారం ఉదయం గణపతిపూజ, పుణ్యావాహచనంవి నిర్వహించి పూజలు చేశారు. గురువారం గణపతిపూజ, కళశారాధన, ప్రాణాది దిశవాయవ్యాస హోమం, ప్రాణ ప్రతిష్ట హోమం, మహాపూర్ణాహుతి కుంభాభిషేకం, కళ్యాణోత్స వం, తీర్థప్రసాద వినియోగం జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## మోడల్‌స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాలకు హాల్‌టికెట్లు విడుదల

**రామసముద్రం, జూన్ 7 ప్రభాతవార్త :**



రామసముద్రంల మండలంలోని దిన్నిపల్లెలో ఉన్న ఏపి ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు హాల్‌టికెట్లు విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ మునుస్వామి నాయక్ తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ 2023-24 విద్యాసంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాలకు హాల్‌టికెట్లు మంజూరు చేశామని ఈనెల 11న ఆదివారం ప్రవేశ పరీక్ష ఉటుందని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు ఏపిఎంఎస్. ఎపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్‌సైట్ హాల్‌టికెట్లు అందుబాటులో ఉంచామన్నారు. ఆదివారం ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించ బడతాయన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి అరగంట ముందుగా రావాలని సూచించారు.

## మిట్స్‌లో ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం

**కురబలకోట, జూన్ 7 ప్రభాతవార్త :**



మిట్స్ ఇంజనీరింగ్‌కళాశాలలో ఎన్‌సిసి విభాగంకు చెందిన విద్యార్థులు ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ కార్యక్రమానికి విద్యానంద్, మేనేజింగ్ డైరెక్టర్ మిలెట్ మ్యాజిక్ సంస్థ వారు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చాలా వరకు విద్యార్థులు ఫాస్టుపుడ్‌కి అలవాటు పడ్డారు. కార్యాలయంలోని పనులు ఒత్తిడి, తీరకలేని కారణంగా బయట పుడ్ అలవాటుపడి తినడం వంటి వాటితో అనేక ఆరోగ్యస మస్యల్ని కోరి తెచ్చుకొంటున్నారు. నోటికి కాస్త రుచిగా అనిపిస్తే చాటు అలాంటి ఆహారాన్ని ఆస్వాదిస్తూ తింటుంటారు. వీటి వల్ల పిల్లలనుంచి పెద్దల వరకు అధిక బరువు పెరుగుతున్నారు. ప్రోటీన్స్, విటమిన్స్, మినరల్స్ ఉన్న పుడ్ తీసుకోవాల్సింది పోయి చెత్తా చెదారాన్ని తిని అనారోగ్యపాలవుతున్నారన్న విషయం తెలియడం లేదన్నారు. రోజూ ఆహర పదార్థాల్లో చిరుధాన్యాలు తీసుకోవడం చాలా ఆరోగ్య దాయకం అన్నారు. మహిళా రైతులు పద్మావతి, నాగలక్ష్మి చిరుధాన్యాలను పండిస్తూ ఎంతో మందికి ఆరోగ్యాన్ని అందిస్తున్నారన్నారు. ఈసందర్భంగా మహిళా రైతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, డీన్ డాక్టర్ తులసీరామ్‌నాయుడు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజేష్ పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి యోగా శిక్షణ శిబిరం

**పీలేరు, జూన్ 7 ప్రభాతవార్త:**



స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ షీ దివ్య యోగ విద్యాలయ ఆధ్వర్యంలో పీలేరులో నెల రోజులుగా జరిగిన సమ్మర్ యోగా క్యాంపు నిన్నటితో ముగిసిందని షీ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ పీవీఎస్ లక్ష్మి మరియు షీ న్యాయ సలహాదారులు డాక్టర్ రాయల సుధాకర్ రాయలు తెలియజేశారు. అన్నమయ్య జిల్లాకలెక్టరేట్‌లో జరిగిన ముగింపు సమావేశంలో తాము పాల్గొన్నామని క్రీడలకు సంబంధించి కోచ్‌లు విద్యార్తులు పాల్గొన్నారు. షీ సంస్థ నుంచి హాజరైన తమకు సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్తులుకు సర్టిఫికేట్స్ ప్రధానం చేయవలసిందిగా తమకు చెప్పారని ప్రతి సంవత్సరం జరుగుతున్న అనేక రకాల క్రీడా అంశాలలో వేసవి యోగా శిక్షణ ను ఇస్తూ ముఖ్యంగా పీలేరులో యోగ నందు శిక్షణ ఇస్తున్న షీ సంస్థ వారిని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అభి నందించారు. నేటి సమాజంలో యోగా ఆవశ్యకతను ఉపయోగాలు గురించి వివరించారు. విద్యార్థులలో ఉన్న ఆసక్తిని నేర్పరితనాన్ని బయటకు తీసి వారికి జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చేవిధంగా చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. కలెక్టర్, ఎమ్మెల్యే, స్టెఫ్ సీఈఓ సాగిగ్రేస్ నెల రోజులు పాటు శిక్షణ ఇచ్చిన కోచ్‌లను అభినందించారు.

## నారా లోకేష్‌ను కలిసిన సాయినాథ్‌శర్మ

**కమలాపురం, జూన్ 7, ప్రభాతవార్త:**



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబును తెదేపా రాష్ట్ర మాజీ కార్యదర్శి కమలాపురం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకుడు కాశీభట్ల సత్య సాయినాథ్‌వర్మ బుధవారం కడపలోని ఆయన పాదయాత్ర క్యాంప్‌లో కలిశారు. రాయలసీమ డిక్లరేషన్ సందర్భంగా నారా లోకేష్‌బాబును సాయినాథ్‌శర్మ కలిశారు. పాదయాత్ర 1500 కి.మీలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు సాయినాథ్‌శర్మ శుభాకాంక్షలు తెలిపారు. ఏపీని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చడానికి ఎంతో వ్యయ ప్రయాసలోర్చి పాదయాత్ర చేస్తూ ప్రజల అష్టకష్టాలు తెలుసుకొని పరిష్కార మార్గాలు చూపుతూ ముందుకు వెళ్తుండడం అభినందనీయమన్నారు. కాగా బుధవారం సాయినాథ్‌శర్మ కమలాపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు గండ్లూరు వీరశివారెడ్డిలు ఒకేసారి నారా లోకేష్‌ను కలిశారు.

## ఆర్‌బీకే కేంద్రాలు నిర్మించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదే


**కలకడ, జూన్ 7 ప్రభాతవార్త:**



కలకడ మండలం బాటవారిపల్లె గ్రామ పంచాయతీలో బుధవారం ఆర్ బీకే కార్యాలయంలో ఎంపీపీ శ్రీదేవిరవికుమార్ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆమెమాట్లాడుతూ ప్రతి గ్రామంలోను ఆర్‌బీకే కేంద్రాన్ని ఏర్పాటుచేసి రైతులకు సబ్సిడీ విత్తనాలు తద్వారా పనిముట్లు పరికరాలు లాంటి సౌకర్యాలను కల్పించిన ఘనత మన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనని అన్నారు. గతంలో ఏప్రభుత్వం రైతులకు ఇలాంటి సౌకర్యాలను కల్పించలేదని అన్నారు. రైతులకు అనుకూలం గా వ్యవసాయం సాగు చేసుకోవడానికి ట్రాక్టర్లు, రొటేటర్లు, లాంటి పరికరాలను సబ్సిడీ ధరలకు అందజేయడం జరుగుతుందని న్నారు. రైతులకు విత్తనాలను పంఫినీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌బీకే సిబ్బంది ఏఓ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

**పీలేరు, జూన్ 7 ప్రభాతవార్త:**



పి.కొత్తకోటలోని వేము ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బుధవారం పీలేరు పట్టణంలో పలు ప్రభుత్వ కార్యాలయాలలో విద్యాసంస్థల ఆవరణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడ్డారు. చెట్లు నరకడమే తప్ప, మొక్కలు నాటి వాటిని పెంచి పెద్దవి చేయాలన్న కనీసజ్ఞానం అవ గాహన లేని మనలాంటి వారందరూ ఆవిద్యార్థులు చేపట్టిన కార్యక్రమాన్ని చూసి స్ఫూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు. ఈసందర్బంగా విద్యార్తులు మాట్లాడుతూ భవిష్యత్తుతరాలకు ఆక్సిజన్ అవసరాలను దష్టిలో ఉంచుకుని కమ్యూనిటీసర్వీస్ ప్రాజెక్టు తరపున తాము ఈమొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. కార్యక్రమంలో టీం సభ్యులు భువనేశ్వరి, గౌతమి, లక్ష్మీ ప్రసన్న, సుప్రియ, సమీర్, సుమియా పాల్గొన్నారు.

## తీరనున్న సుందరయ్య నగర్ వాసుల కష్టాలు

**ఎర్రగుంట్ల, జూన్ 7 ప్రభాతవార్త**



స్థానిక సుందరయ్య నగర్‌కు వెళ్లే రహదారికి 33 లక్షలతో బ్రిడ్జి నిర్మాణానికి జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం సుధీర్ రెడ్డి బుధవారం భూమి పూజ నిర్వహించారు. స్థానిక సుందరయ్య నగర్‌కు వెళ్లే రహదారి గుంతలతో నిండి ఉన్న విషయం స్థానికులకు అందరికీ తెలిసిందే, ఈ విషయమై స్థానికులు పలుమార్లు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి విన్నవించారు. సమస్యను దృష్టిలో ఉంచుకున్న సుధీర్ రెడ్డి కొన్ని రోజుల కిందట కౌన్సిల్ సమావేశం నిర్వహించి కౌన్సిల్ తో ఆమోదముద్ర వేయించుకున్నారు. బ్రిడ్జి నిర్మాణం పై స్థానికుల హర్షం :- గత కొన్ని సంవత్సరాలుగా సరైన రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని పాత రోడ్డు గుండా పాలిష్ మిషన్లు ఉండడంతో గుంతలు ఉండడమే గాక దుమ్ము ధూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విషయాన్ని గమనించిన స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి 33 లక్షలతో కాలువ గుండా ఉన్న సిమెంట్ రోడ్డుకు, సుందరయ్య నగర్ కాలనీకి మధ్య 33 లక్షలతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడంపై స్థానికులు హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తో పాటు, ఎర్రగుంట్ల మండలం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి సురేంద్ర నాథ్ రెడ్డి, ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కి జగన్నాథం, సీఐ మంజు మంజునాథరెడ్డి, ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ డేవిడ్ తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు మరియు వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు స్థానికులు అందరూ పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనంను ఢీకొన్న కారు

### ఇద్దరికి గాయాలు

**మదనపల్లెక్రైం, జూన్ 7 ప్రభాతవార్త :**

ద్విచక్రవాహనంను, కారు ఢీకొని ఇద్దరు గాయపడిన సంఘటన బుధవారం జరిగింది. బాధితుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. చౌడేపల్లి మండలం బోయకొండక్రాస్‌లో నివాసం వున్న భాస్కర (40), కొలిమిపల్లికి చెందిన శ్రీనివాసులు (41)లు ద్విచక్రవాహనంలో బోయకొండకు వెళ్లుతుండగా, ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన వీరిద్దరిని జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. చౌడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యువగళం పాదయాత్రకు వేంపల్లె తెదేపా నేతల సంఘీభావం

**వేంపల్లె, జూన్ 7, ప్రభాతవార్త :**



నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర బుధవారం కడపకు చేరిన సందర్భంగా వేంపల్లె నుండి తెదేపా నాయకులు పది వాహనాలలో కడపకు తరలి వెళ్లారు. తెదేపా రాష్ట్ర మైనార్టి కార్పొరేషన్ మాజీ డైరెక్టరు ఎస్ఎండి షబ్బీర్, జిల్లా రైతు అధ్యక్షుడు అన్నారెడ్డి బాలస్వామిరెడ్డి, ఉపాధ్యక్షుడు గోరెడ్డి జగన్నాథరెడ్డి, తదితరులు నారా లోకేష్‌ను కలిసి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నల్లగారి క్రిష్ణారెడ్డి, పి.వి.మణ, పూల అల్లాబక్ష, షేక్ ఇలియాస్, మాబుషరీఫ్, గోటూరు నాగభూషణం, రామసుబ్బారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, గౌస్, చంద్రశేఖర్, వెంకటేషు, సుబ్బరాయుడు, రమణ, కాటమయ్య, శేఖర్, బాబు, కేశవ్, శ్రీనివాసులు వెంకటయ్య, కొండయ్య, జగన్ పాల్గొన్నారు.

## ఘనంగా గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమం..

**పెండ్లిమర్రి, జూన్ 7, ప్రభాతవార్త:**



గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ఆరవేటిపల్లె, బుద్దాయపల్లె గ్రామాల్లో కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అని ప్రతి ఇంటికి వెళ్లి అడిగి తెలుసు కున్నారు. జగన్న పక్కా గృహాలు, పింఛన్లు, వైఎస్ఆర్ ఆసరా, వసతి దీవెన తదితర పథకాల గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో ప్రతి కుటుంబం ఎంత మేరా లబ్ధి పొందారని అడిగి తెలుసుకున్నారు. గడప గడపలో ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, తహసీల్దార్ ఉదయ్ బాస్కర్‌రాజు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.


## నేడే న్యాయవాదులతో లోకేష్ ఆత్మీయ సమావేశం

**కడప లీగల్, జూన్ 7, ప్రభాతవార్త:**

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రలో భాగంగా గురువారం ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలో ఉన్న న్యాయవాదులతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర తెదేపా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, సీనియర్ న్యాయవాది జి.ఎస్.మూర్తి, కడప జిల్లా తెదేపా న్యాయవిభాగం అధ్యక్షుడు, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.శివశంకర్‌రెడ్డిలు తెలిపారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా కడపలో ఏర్పాటు చేసిన సమావేశంలో గురువారం న్యాయవాదులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పడుతున్న ఇబ్బందులు తదితర అంశాలపై మాజీ మంత్రి నారా లోకేష్ చర్చించనున్నట్లు వారు తెలిపారు. తెదేపా న్యాయవాదుల ఆత్మీయ సమావేశానికి ఉమ్మడి జిల్లాలో ఉన్న న్యాయవాదులు తప్పక హాజరై న్యాయవాదులు పడుతున్న ఇబ్బందులు నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం దిశగా ఆయన దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలోని న్యాయవాదులు పాల్గొని నారా లోకేష్ చేపట్టిన న్యాయవాదుల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశం గురువారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని న్యాయవాదులంతా 9 గంటలలోపు హాజరుకావాలని వారు న్యాయవాదులను కోరారు.

## ఎమ్మెల్యే కొరముట్ల జన్మదిన సందర్భంగా పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు

**ఓబులవారిపల్లె, జూన్ 7, ప్రభాతవార్త:**



రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు జన్మదిన సందర్భంగా ఓబుల వారిపల్లె మండలంలోని చిన్నఓరంపాడు పంచాయతీలో ఉన్న ఎస్టీ కాలనీలో ఎమ్మెల్యే అభిమానుల ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులు పేదలకు అన్నదానం చేశారు. అన్ని విధాలా ఆయన ఆరోగ్యాలతో ఉండి మంచి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని దేవుని ప్రార్థించారు. అనంతరం జీవనజ్యోతి ఆనంద నిలయంలో కేక్‌కట్ చేసి పేదలకు మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పాపిరెడ్డి, ఉపాధ్యక్షుడు జరుగు నారాయణరెడ్డి అన్నదానం ఏర్పాటు చేసి ఆశ్రమానికి బాత్‌రూం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఆశ్రమ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ వైస్ ప్రెసిడెంట్ రమణ, ప్రెసిడెంట్ సుబ్రమణ్యం స్వామి, హరి తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్ర ప్రజలకు ఒరిగిందేమీ లేదు

**కడప కార్పొరేషన్, జూన్ 7, ప్రభాతవార్త:**



టీడీపీ నాయకుడు నారా లోకేష్ 8 రోజుల పాటు జిల్లాలో చేసిన పాదయాత్ర వలన ఒరిగిందేమీ లేదని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కడప మేయర్ కె.సురేష్ బాబులు అన్నారు. బుధవారం కడప వైకాపా కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడారు. టీడీపీ నాయకుడు నారా లోకేష్ ప్రభుత్వంపై బురజ జల్లుతున్నారని మండిపడ్డారు. ప్రజల వినతి తీసుకోలేదని చెప్పారు. జగన్ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఛైర్మన్ యానాదయ్య, వైకాపా నగర అధ్యక్షుడు సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కొరముట్ల జన్మదినోత్సవం

**రైల్వేకోడూరు రూరల్, జూన్ 7 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు పట్టణంలో రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసుల జన్మదినోత్సవాన్ని రైల్వేకోడూరు ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివ సాయి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కొర ముట్ల శ్రీనివాసులు విదేశాల్లో ఉన్న విషయం విదితమే. ఈనేపథ్యంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి వైసిపి కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు మధ్య భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ముఖ్యంగా స్థానిక శెట్టి గుంట పంచాయతి పరిధిలోని జ్యోతి లెప్రసి కాలని వాసులకు బట్టలను పంపిణీ చేశారు. రైల్వేకోడూరు పంచాయతి కార్యాలయంలో ఉపసర్పంచ్ తోట శివసాయి పారిశుధ్య కార్మికులకు బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవలో కొర ముట్ల శ్రీనివాసులు ఆయనకు ఆయనే సాటి అని, అనంతరం రాష్ట్ర వైసిపి ప్రచార కార్యదర్శి చక్కటి పసందైన విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సుధాకర్‌రాజు, సర్పంచ్‌లు నాయినిహరిక్రిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యం రాజు, రామక్రిష్ణ, శ్రీరామ్ వినోద్, గోపి, దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్, శెట్టిగుంట ఎంపిటిసి షఫి, బుల్లెట్ శివ, కొప్పల శంకరయ్య, మైనార్టీ నాయకులు ముజీబ్, వైఎస్ కరిముల్లా, వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో మోటారుబైకు ర్యాలీని నిర్వహించారు.

## లోకేష్‌బాబుకు గజమాలతో సన్మానం..

**కడప వైద్యవిభాగం, జూన్ 7, ప్రభాతవార్త:**



యువగళం పాదయాత్ర సందర్భంగా కడప నగరంలో మంగళవారం సాయంత్రం అప్సరా సర్కిల్ నందు కత్తి రవీంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు ఆధ్వర్యంలో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను గజమాలతో టపాసులు పేల్చి పూల వర్షంతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది చంద్రబాబు అధ్యక్షతన రామరాజ్యమే ఆయన ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమం కోసం ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్రాన్ని అన్ని విధానాలు దేశంలోని అగ్రస్థానంలో నిలుపుతాడని మళ్లీ పూర్వ వైభవం రాష్ట్రంకు వస్తుందని రాష్ట్ర ప్రజలందరూ ఆయనను ఆశీర్వదించి అభిమానించి తెదేపాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొండా సుబ్బయ్య మాట్లాడుతూ చంద్రబాబునాయుడు రాబోయే ఎన్నికల్లో యువతకు 40% సీట్లు ఇచ్చి వారిని మంచి నాయకులుగా తయారు చేసి రాష్ట్ర భవిష్యత్తు కోసం లోకేష బాబుతో సమానంగా వారిని తయూరు చేసి అభివృద్ధికి తోడ్పడే విధంగా తయారు చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కడప నాయకులు బండి జయశేఖర్, జనార్ధన్‌రెడ్డి, నాదెల దస్తగిరి రియాజ్, కత్తి బ్రదర్స్, ఆయన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గత టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**కడప కార్పొరేషన్, జూన్ 7, ప్రభాతవార్త:**




గత టీడీపీ పాలన కారణంగా రాష్ట్ర ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి విమర్శించారు. వ్యవస్థలు సర్వనాశనం చేశారన్నారు. అపార రాజకీయ అనుభవం ఉందని, 14 సంవత్సరాలు సీఎంగా అనుభవం ఉందన్న చంద్రబాబు పాలనలో అవినీతి పెరిగిపోయిందని విమర్శించారు. టీడీపీ నాయకులు దోచుకొని దాచుకున్నారని ఆరోపించారు. బుధవారం కడప వైకాపా కార్యాలయంలో పాత్రికేయులతో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు జనరంజక పాలన అందిస్తున్నారు. అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని కీర్తించారు. టీడీపీ నాయకుడు నారా లోకేష్ పాదయాత్రను దండగ పాదయాత్రగా అభివర్ణించారు. ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని దుయ్యబట్టారు. కమలాపురం నాయకుడు తమపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రస్తుత పాలనను గత టీడీపీ పాలనను ప్రజలు గమనించారని వైసీపీ పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గ వైకాపా నాయకకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అడ్మిషన్ల వేట ..!

### పల్లెలు పట్టణాల్లో పోటాపోటీగా ప్రచారం !!

### కార్పొరేట్ విద్యా సంస్థలపై స్పందించని విద్యాశాఖ !!!

**రాయచోటి, జూన్ 7 ప్రభాతవార్త :**




అన్నమయ్య జిల్లాలో ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు అడ్మిషన్ల వేట మొదలుపెట్టాయి. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రప్పించుకునేందుకు కార్పొరేట్ కళాశాలలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. నూతన విద్యా సంవత్సరం అడ్మిషన్ల కోసం తమ ఆరాటాన్ని సాగిస్తున్నాయి. ఈ ఏడాది సాధించిన మార్కులతో రంగురంగుల బ్రోచర్లు రూపొందించి విద్యార్థులు తల్లిదండ్రులను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. పల్లెలు పట్టణాలు అనే తేడా లేకుండా చక్కర్లు కొడుతున్నారు యాజమాన్యాలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నేరుగా ఇంటికి వచ్చి తమ పిల్లలను తమ కళాశాలలో చేర్పించాలని ఫీజులో రాయితీ ఇస్తామంటూ మాయ మాటలతో తల్లిదండ్రులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారు దీంతో తల్లిదండ్రులు అయోమయానికి గురవుతున్నారు. మరోవైపు విద్యాసంస్థల ప్రచారాన్ని విద్యాశాఖ ఏమాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం. పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన అమ్మాయిలను అబ్బాయిలను మా కళాశాలలో నాణ్యమైన బోధన ఉంటుంది మంచి మార్కులు వచ్చాయి. కాబట్టి ఫీజులో రాయితీ కూడా ఇస్తాం ఒకసారి మా కళాశాలకు వచ్చి చూడండి ముందు కేవలం అడ్మిషన్ ఫీజు చెల్లిస్తే చాలు అంటూ ప్రైవేటు కళాశాలలో విద్యార్థులకు ఫోన్ కాల్స్ చేస్తూ అడ్మిషన్ల వల విసురుతున్నారు. అందుకు ఏమాత్రం తగ్గకుండా ప్రైవేటు కళాశాలలు కూడా తమ దగ్గర ఉన్న సౌకర్యాలు లేని సౌకర్యాలు జోడించి తల్లిదండ్రులను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు జిల్లాల్లో ప్రవేట్ కళాశాలల యాజమాన్యాలు చేస్తున్న అడ్మిషన్ల దందా అంతా ఇంత కాదు. జిల్లాలో ప్రవేట్ కళాశాలల్లో అడ్మిషన్ల కోసం ఎత్తులకు పైఎత్తులు వేస్తున్నారు. ఈ ఏడాది విద్యార్థులు సాధించిన మార్కులతో రంగురంగుల బ్రోచర్లను రూపొందించి విద్యార్థులను తల్లిదండ్రులను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు ఒక కళాశాలకు దీటుగా మరో కళాశాల విభిన్నంగా ఉండేలా ప్రచారం చేస్తున్నారు ఉన్నవి లేనివి చూపిస్తూ అడ్మిషన్ల కోసం ప్రయత్నిస్తున్నారు.

## యువగళంలో యువకులు ఎక్కడ..

### - వైసీపీ యువ నాయకులు వీరబల్లె సునీల్‌రెడ్డి

**కడప కార్పొరేషన్, జూన్ 7, ప్రభాతవార్త:**



తెదేపా నాయకులు నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రలో యువకుల స్థానం ఎక్కడని వైసీపీ యూత్ కన్వీనర్ వీరబల్లి సునీల్‌రెడ్డి అన్నారు. బుధవారం తన కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్‌లు రాష్ట్రానికి ఏమి చేశారో ప్రజలకు వివరిస్తే బాగుంటుందని ఆయన అన్నారు. టీడీపీ పాలనలో రాష్ట్రం ప్రజలు ఇబ్బంది ఎదుర్కొన్నారని తెలిపారు. అధికారంలోకి రాకముందు ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి అదికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు చేసింది ఏమీ లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారని కొనియాడారు. 98 శాతం వాగ్దానాలు పూర్తి చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రజలు టీడీపీని తిరస్కరించారని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్‌ను ప్రజలు నమ్మరన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న చెబుదాం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

ఆర్డీఓ ఎంఎస్.మురళి

మదనపల్లె, జూన్ 7 ప్రభాతవార్త :



జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. బుధవారం సబ్‌కలెక్టరేట్‌కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు విన్న వించిన సమస్యలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. సమస్య ఏదైనా ఫోన్‌కాల్ ద్వారా విన్నవించుకోవచ్చునన్నారు. ప్రతి సోమవారం జరిగే స్పందనా కార్యక్రమాన్ని కూడా ప్రజలు సద్వినియోగం చేసు కోవాలన్నారు. సమస్యలు గడువులోపు పరిష్కరించడం జరుగుతుందన్నారు. డిఎస్పి కేశప్ప మాట్లాడుతూ పోలీస్‌శాఖకు సంబంధించి కూడా సామాన్యునికి న్యాయం జరిగేందుకు జగనన్న చెబుదాం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## హంద్రీనీవా ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయండి

జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి

మదనపల్లె జూన్ 7, ప్రభాతవార్త



అసంపూర్తిగా ఉన్న హంద్రీ-నీవా సమ్మర్‌స్టోరేజ్ పాజెక్టు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణ పనులకు సంబంధించి బుధవారం హంద్రీ-నీవా ఎస్‌ఈ కార్యాలయం వద్ద జనసేన పార్టీ నాయకులు నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాందాస్ చౌదరి మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణ పనులు 90శాతం పూర్తి అయినా 10శాతం పనులు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. మొరవ పనులు అసంపూర్తిగా ఉండడం వల్ల గత వర్షాలకు వచ్చిన నీరు వృధాగా వెళ్ళాయన్నారు. నీటిశుద్ధి ప్లాంటు కూడా నిరుపయోగంగా ఉందన్నారు. గుంటి వారిపల్లె, చిప్పిలి సమ్మర్‌స్టోరేజ్ పనులను వెంటనే పూర్తి చేసి పట్టణ ప్రజల దాహర్తి తీర్చాలన్నారు. 10రోజుల్లోపు పనులు పూర్తి చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. అనంతరం హంద్రీ-నీవా ఎస్‌ఈ రాజగోపాలకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు అడపా సురేంద్ర, జగదీష్, మోహన్, గౌతం, రఘు, జయ, రెడ్డమ్మ, నవాజ్, సత్య, సాయి పాల్గొన్నారు.

## టమోటా వ్యర్థాలను తొలగించాలి

సిపిఎం నాయకులు డిమాండ్

మదనపల్లె, జూన్ 7 ప్రభాతవార్త :



బైపాస్‌రోడ్డు ప్రాంతాల్లో నిరుపేదలు నివసించే ఇళ్ళ వద్ద టమోటా వ్యర్థా లను వేయడం వల్ల దుర్వాసనలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం టమోటా వ్యర్థాలు వేసిన బైపాస్‌రోడ్డు ప్రాంతాల్లో ఆయన సెల్ఫీ ఫోటో లతో నిరసన తెలిపారు. టమోటా మార్కెట్‌యార్డు అధికారులు టమోటా వ్యర్థా లను వెంటనే కంపోస్టుయార్డుకు తరలించి ఈ ప్రాంతంలో దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యర్థాలు వేసిన వారిపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలన్నారు. టమోటా వ్యర్థాలతో ప్రజలు అనారోగ్యాలకు గురవు తున్నారన్నారు. బైపాస్‌రోడ్డు మార్గంలో పారిశుద్ధ్య నిర్వహణకు మున్సిపల్ అధికారులు కూడా చర్యలు చేపట్టాలన్నారు.

## మదనపల్లె తహశీల్దార్‌గా మహబూబ్‌చాంద్

మదనపల్లె, జూన్ 7 ప్రభాతవార్త :



మదనపల్లె తహశీల్దార్‌గా మహబూబ్ చాంద్‌ను నియామకం చేస్తూ జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశాలు జారీ చేశారు. గతంలో ఇక్కడ తహశీల్దార్‌గా ఉన్న పి.శ్రీనివాసులు తంబళ్ళపల్లెకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో సుండుపల్లి తహశీల్దార్‌గా ఉన్న మహబూబ్‌చాంద్‌ను ఇక్కడికి నియామకం చేశారు. బి.కొత్త కోట తహశీల్దార్‌గా రఫి అహమ్మద్‌ను నియామకం చేశారు.

## నేడు నిమ్మనపల్లెలో ఎమ్మెల్యే పర్యటన

మదనపల్లె, జూన్ 7 ప్రభాతవార్త :

నిమ్మనపల్లె మండలంలోని బండ్లపై గ్రామంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా గురువారం గడప గడప కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఉదయం 7గంటల నుంచి కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు, వైఎస్‌ఆర్ సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

## మైనారిటీలకు ఏమి ఒరగబెట్టారో టిడిపి స్పష్టం చేయాలి

వైసిపి కౌన్సిలర్ శికిలిగిరి ఇర్ఫాన్‌బాష

ప్రొద్దుటూరు జూన్ 7, ప్రభాతవార్త



రాష్ట్రంలోని మైనారిటీలకు తెలుగుదేశం పాలనలో ఒరగబెట్టిందేమిటో స్పష్టం చేయాలని 13 వ వార్డు వైసిపి కౌన్సిలర్ ఎస్ ఇర్ఫాన్ భాష పేర్కొన్నారు. బుధవారం 13వ వార్డులో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేసిన భూమి పూజలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పొద్దుటూరు చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు ఏనాడు జరగలేదని తెలిపారు ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలో 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. కానీ లోకేష్ యువగలం పాదయాత్రలో టిడిపి నాయకులు పట్టణంలో అభివృద్ధి జరగలేదని విమర్శలు చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. జరుగుతున్న అభివృద్ధి సార్ ఇక్కడ టిడిపి నాయకులకు కనపడలేదా అది ప్రశ్నించారు మైనార్టీల అభివృద్ధికి ఏనాడు చంద్రబాబు ఆలోచించ లేదన్నారు. చంద్రబాబు పాలనలో మైనార్టీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించకపోవడంపై ఆయన మండిపడ్డారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మైనార్టీలకు అభివృద్ధి సంక్షేమమే కాకుండా రాజ్యాధికారంలో పెద్దపీట వేశారని తెలిపారు లోకేష్ పాదయాత్రలో మైనార్టీల అభివృద్ధికి తీసుకునే చర్యలపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం దురదృష్టకరమన్నారు ఇకనైనా టిడిపి నాయకులు అసత్య ఆరోపణలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో మైనారిటీ కౌన్సిలర్లు వెల్లాల మహమ్మద్ గౌస్ షేక్ జిలాని వడ్ల ఖలీలుల్లా షేక్ నూరి పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన కలికిరి టీడీపీ నాయకులు

కలికిరి, జూన్ 7, ప్రభాతవార్త:



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలికిరి మండలం పత్తేగడపల్లె పంచాయతీ కొట్టాలకు చెందిన టీడీపీ నాయకులు చల్లయ్య కలిశారు. కలికిరి మండలం టీడీపీ గురించి నారాలోకేష్‌కు వివరించారు. పీలేరు నియోజకవర్గంలో రాబోవు ఎన్నికల్లో టీడీపీ అభివృద్ధి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చల్లయ్య పేర్కొన్నారు.

## అమృతా నగర్ ఇళ్ల అక్రమాలపై చర్యలు చేపట్టాలి

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 7, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరులోని నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశంతో శ్రీమాతా అమృతామయి 2005లో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగిందని అవినీతి వ్యతిరేక సమితి అధ్యక్షులు పి.లక్ష్మిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయన విలేకరులతో మాట్లాడుతూ అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి శ్రీ అమృతానగర్ అనే పేరుతో భూమి కేటాయించారని భూమిలోని ఇళ్లను పేదలకు కాకుండా పెద్దలు, అక్రమార్కులు ఆక్రమించుకోవడంతో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి అమృతా నగర్‌లో జరిగిన అవినీతి అక్రమాలపై సుధాకర్‌రెడ్డి అనే అధికారిని విచారణకు నియమించడం జరిగింది. అధికారి విచారించి అమృతానగర్‌లో ఇళ్ల కేటాయింపులలో రూ.39కోట్లు అవినీతి జరిగిందని కలెక్టరుకు 2013లో నివేదిక ఇచ్చారు. ఆ నివేదిక 2013లోనే అవినీతి వ్యతిరేక సమితి తరుపున సహ చట్టంలో దంఖాస్తు చేయగా సహచట్టం కమిషనరు 2015 మార్చి 31న సమాచారం ఇవ్వాలని ఆదేశించినా నేటికీ సమాచారం ఇవ్వలేదు. అవినీతి చేసేది అధికారులే, దాన్ని బయటికి రాకుండా సమాచారం ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అబ్దుల్ రహీం, మునిసుబ్బారెడ్డి, కార్యదర్శి నీలకంఠారెడ్డి పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ఎంట్రన్స్ టెస్ట్‌పై అవగాహన

లక్కిరెడ్డిపల్లె, జూన్ 7, ప్రభాతవార్త:



ఈనెల 11వ తేదీ ఆదర్శ పాఠశాల, లక్కిరెడ్డిపల్లెలో జరగనున్న 6వ తరగతి ప్రవేశ పరీక్షపై జరగనున్నందున విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరీక్ష పత్రం నిర్మాణం, ఏయే సబ్జెక్టుల్లో ఎన్ని ప్రశ్నలు వస్తాయి, ఓఎంఆర్ షీట్ బబ్లింగ్‌పై పిల్లలకు అవగాహన కల్పించారు. 11వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని పరీక్ష కేంద్రానికి గంట ముందే విద్యార్థులు చేరుకోవాలని పరీక్షకు వచ్చే విద్యార్థులను హాల్ టికెట్‌తో పాటు బ్లూ లేదా బ్లాక్ బాల్‌పాయింట్ పెన్, పరీక్ష ప్యాడ్‌తో పంపించేలా తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళీ నాయక్, ప్రసాద్, ఆసిఫా, సుమేయ, భారతి, అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

## వలసాని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు జూన్ 7, ప్రభాతవార్త



వలసాని శంకరయ్య యాదవ్ చెంచులక్ష్మి యాదవ్‌ల మనవడు చైతన్య యాదవ్ రెండవ పుట్టిన రోజు సందర్భంగా 39వ వార్డులో బుధవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో 39 వ వార్డు కౌన్సిలర్ అనిల్ కుమార్ మరియు వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ వలసాని స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు మా ద్వారా చేయిస్తున్నందుకు వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు అలాగే పుట్టిన రోజులు పెళ్లి రోజులు అంటూ వృధాగా డబ్బులు వృధా చేయక ఇలా పేదలకు అన్నదానం చేయడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కొండయ్య శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

## చల్లా రాజన్న ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రొద్దుటూరు జూన్7, ప్రభాతవార్త




సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకృష్ణ ఆలయ యాదవ సేవ సమితి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ జన్మదిన సందర్భంగా అభిమానులు పలు సేవా కార్యక్రమాలతో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో చల్ల ఫౌండేషన్ ఫ్రెండ్స్ బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిగ్రస్తుల సహాయార్థం ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిఖరంలో రక్తం చిందించే రోజులకు స్వస్తి పలుకుదాం...రక్తం అందించే రోజులకు స్వాగతం పలుకుదాం అన్న చల్లా రాజగోపాల్ యాదవ్ పిలుపుతో భారీగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో సుమారు 60 మంది రక్తం దానం చేసినట్లు ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ డాక్టర్ కవిత వెల్లడించారు. అనంతరం స్థానిక అన్వర్ థియేటర్ సమీపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ సన్నిహితులు అభిమానులు కోరిక మేరకు ఈ సంవత్సరం తన అభిమానుల సేవా కార్యక్రమాల మధ్య జన్మదిన వేడు కలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తాన్ని అందించాలనే సదుద్దేశంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశానని, ఇందుకు సహకరించిన ఆయన అభిమానులకు, సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తనయుడు చల్లా మహేష్ యాదవ్ వంశీ కళ్యాణ్ యాదవ్ రాగా నరసింహారావు, చౌడం రవి షేక్ అక్రమ్ ముక్తి రామలింగేశ్వర మాజీ చైర్మన్ రాజారెడ్డి, డాక్టర్ కల్లూరు ప్రదీప్ రెడ్డి, డాక్టర్ రవి. మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, మల్లి యాదవ్, చల్లా రవిశంకర్ యాదవ్, సీతంపల్లి రమణ, ప్రసాద్, బంగి శివ, హరీష్, ఈశ్వర్ రెడ్డి, ఏసునాథ్ రెడ్డి, గంగాధర్ యాదవ్ ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ డాక్టర్ కవిత బ్లడ్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## 13వ వార్డులో రోడ్డు కాలువలకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు జూన్ 7, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 13వ వార్డులో 20 లక్షల అంచనా వ్యయంతో శంకర్రావు వీధిలోని సిసి రోడ్డు మురుగునీటి కాలువల నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ భీముడుపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డిలు మాట్లాడుతూ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష అభ్యర్థన మేరకు శంకర్రావు వీధిలో 20 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్లు కాలువలు నిర్మించేందుకు చేసామన్నారు. ఇప్పటికే పట్టణంలో అభివృద్ధి పనులు వేగవంతం చేశామని తెలిపారు వైసిపి నాలుగేళ్ల పాలనలో పురపాలక సంఘ పరిధిలో సుమారు 100 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని పనులుపూర్తి చేసిన వాటికి సంబంధించిన బిల్లులను కాంట్రాక్టర్లకు చెల్లించామని తెలిపారు. పరిధిలో రెండు మూడు రోజుల్లో అభివృద్ధి పనులకు టెండర్లు ప్రకటిస్తున్నామని రాజకీయ పార్టీల కచ్చితంగా ముందుకు వచ్చి టెండర్లు దక్కించుకోవాలని ప్రతిపక్ష టీడీపీకి చురకలాంటించారు. అలాకాకుండా అధికారపక్షం పై అసత్య ఆరోపణలు గుర్తించడం సరైనది కాదని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష 9వ వార్డు కౌన్సిలర్ సత్యం 14వ వార్డు కౌన్సిలర్ జిలాని 18 వ వార్డు కౌన్సిలర్ వెల్లాల మహమ్మద్ గౌస్ 23 వ వార్డు కౌన్సిలర్ వడ్ల ఖలీలుల్లా 25 వ వార్డు వైసిపి ఇన్చార్జ్ షేక్ నూరి 30వ వార్డు వైసిపి ఇన్చార్జ్ మీగడ చంద్రశేఖర్ రెడ్డి 31వ వార్డు వైసిపి ఇన్చార్జ్ బలిమిడి చిన్నరాజు 34వ వార్డు వైసిపి ఇంచార్జ్ పోసా భాస్కర్ 37వ వార్డు వైసిపి ఇన్చార్జ్ బిఎన్సార్ 41 వ వార్డు వైసిపి ఇన్చార్జ్ గంజికుంట ఆంజనేయులు వైసిపి యువ నాయకులు ద్వార్శల గురునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్టాటర్లు, కేబుల్‌వైర్ల దొంగల హల్‌చల్

ఖాజీపేట జూన్ 7, ప్రభాతవార్త



ఖాజీపేట మండల పరిధిలో రెండు రోజుల నుండి రావులపల్లె, కూన వారిపల్లె, దుంపలగట్టు,పత్తూరు, నాగపట్నం ప్రాంతాల్లో మోటర్లకు సంబంధించిన స్టాటర్లు, కేబుల్ వైర్ల చోరీకి పాల్పడుతున్నారు. కాదేది చోరీకి అనర్హమన్నట్లుగా ప్రాణాంతకం అని తెలిసిన, అర్ధరాత్రి నుండి మొదలుకుని కోడి కూసే లోపు గప్ చుప్‌గా దొంగలు తమ పని కానిస్తు రైతులకు పెద్ద ఎత్తున నష్టం చేస్తున్న దొంగల ముఠా స్టార్టర్లు మోటార్‌కి సంబంధించిన కేబుల్స్ కట్ చేసి దొంగలు తీసుకెళ్లడంతో పాటు మోటార్ దగ్గర వరకు కేబుల్ కట్ చేయడం వల్ల మోటార్ కు సంబంధించిన కేబుల్స్ లోపలికి వెళ్లిపోవడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోరు బావిలో నుండి కేబుల్ తీయడానికి రైతులకు వేల రూపాయల్లో ఖర్చు కావడంతో పాటు కొత్త స్టాటర్లు, కొత్త కేబుల్స్ కొనడానికి రైతులకు భారంగా మారిందని ఇప్పటికే వేసిన పంటల్లో కూడా తీవ్రంగా నష్టోతున్నామని వీటి పైన పోలీసులు కాస్త దృష్టి పెట్టాలని రైతులు వాపోతున్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సులు

కడప లీగల్, జూన్ 7, ప్రభాతవార్త:

ప్రభుత్వ బాలుర వసతి గృహం, ప్రభుత్వ పరిశీలన గృహాన్ని సీనియర్ సివిల్ జడ్జీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ శ్రీమతి ఎస్.కవిత పరిశీలించారు. అనంతరం ఆమె న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి మాట్లా డారు. పిల్లలకు అందుతున్న వసతి, సదుపాయాలు అడిగి తెలుసుకున్నారు. రిజిష్టర్లను పరిశీలించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహ పూర్వక న్యాయ సేవల పథకం 2015 వివరించారు. పిల్లల పట్ల ఎప్పటికప్పుడు తగు జాగ్రత్త వహించాలని ఆదేశించారు. న్యాయ సహాయం రక్షణ సలహా వ్యవస్థ, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహం సూపరింటెండెంట్, పిల్లలు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో రైతులే మహారాజులు

- ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

తంబళ్లపల్లె, జూన్ 7, ప్రభాతవార్త:



వాటర్‌షెడ్ల ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెంది భవిష్యత్తులో రైతులే మహారాజులుగా అభివృద్ధి చెందడం ఖాయమని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆకాంక్షించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో వాటర్‌షెడ్ పీవో ఖాజా మొహిద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు వ్యవసాయ పనిముట్ల పంపిణీ మేళాలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం పూర్తిగా వెనకబడిందని గత నాలుగేళ్లుగా తంబళ్లపల్లె అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేసినట్లు చెప్పారు. నియోజకవర్గానికి మంజూరైన వాటర్‌షెడ్ల ద్వారా భూగర్భ జలాలు పెరగడానికి అభివృద్ధి పనులు చేపట్టి తంబళ్లపల్లె పైరు పంటలతో పచ్చగా ఉండాలని కోరారు. రైతులు వాటర్‌షెడ్లలో తమ పొలాలు, ప్రభుత్వ భూములు, బంజరు భూములు, గుట్టలు, వంకలు, వాగులలో నీటి నిల్వ పనులను చేసుకొని ప్రతి చినుకు భవిష్యత్తు కోసం కాపాడుకోవాలన్నారు. వాటర్‌షెడ్ల ద్వారా పంపిణీ చేసిన పనిముట్లతో వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమతో అభివృద్ధి చెంది ఆర్థికంగా స్థిరపడి వ్యవసాయం దండగ అన్న మాజీ సీఎం చంద్రబాబుకు బుద్ధి వచ్చేలా రైతులు ఎదగాలన్నారు. నేడు జగన్ ప్రభుత్వం వ్యవసాయాన్ని ఓ పండగలా నిర్వహించాలని రైతులకు రైతు భరోసా కేంద్రాలు నిర్మించి వారికి స్థానికంగా విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు, వ్యవసాయ పని ముట్లు అందేలా కృషి చేసినట్లు చెప్పారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని రైతులు వాటర్‌షెడ్లను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. అనంతరం తంబళ్లపల్లె, పెద్దతిప్పసముద్రం మండలాలకు చెందిన 16 వాటర్‌షెడ్లలోని రైతు లకు 6603 పనిముట్ల యూనిట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. తదుపరి రైతులకు పలు రకాలైన కల్టివేటర్లు, స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, బ్రష్ కట్టర్, చాప్ కట్టర్, టార్పాలిన్ పట్టలు, నీటి సరఫరా పైపులు ఇంకా పలు రకాల పనిముట్లు ఎమ్మెల్యే రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో రమణకుమార్, వాటర్ షెడ్ సిబ్బంది జేఈ సురేష్, మేఘనాథ్, వెంకటరమణ, దీపక్ ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, సర్పంచ్ నీలూఫర్, శ్రీనివాసులు, ఎంపీటీసీ సరోజమ్మ, కరీం, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, ఎంపీడీవో ఆనంద్ కుమార్, తంబళ్లపల్లె పీటీఎం మండలాల వాటర్‌షెడ్ చైర్మన్లు ఆర్‌బీకే చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## నాణ్యమైన బియ్యం హామీ ఏమైంది

మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరుఅర్బన్ జూన్ 7, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి నాణ్యమైన బియ్యం సరఫరా చేయించాలని మాజీ ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డులోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ చౌకదుకాణాల ద్వారా ప్రజలకు చేరాల్సిన రేషన్ బియ్యం గోడౌన్ల నుండే లారీల ద్వారా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని తాను మాట్లాడితే ఎమ్మెల్యే రాచమల్లు కేంద్రం నాసి రకం బియ్యం పంపిణీ చేయడం వలన ప్రజలు వాటిని స్వీకరించడం లేదని పేర్కొన్నారని, వారి ముఖ్యమంత్రి జగన్ మాత్రం సన్న బియ్యం పంపిణీ చేస్తానని తెలుపుతున్నారని ఈ రెండింటిలో ఏవి నమ్మాలో ప్రజలకు స్పష్టం చేయాలన్నారు. రేషన్ బియ్యం హాస్ట ల్లు, అంగనవాడీ కేంద్రాలకు పంపుతున్నారని, ఈ తరుణంలో చిన్నారులు, గర్భిణులు ఆ బియ్యం తిని ఇబ్బందులకుగురు కారా అని ప్రశ్నించారు. తనను ఎమ్మెల్యే రాచమల్లు బుద్ధి లేనివాడిగా పేర్కొన్నారని, తనను ఈ ప్రొద్దుటూరు ప్రజలు 5 సార్లు ఎమ్మెల్యే గా గెలిపించారని, అయితే ఈ నియోజకవర్గం ప్రజలు కూడా బుద్ధి లేనివారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్‌తో మాట్లాడి ఎమ్మెల్యే రాచమల్లు నాణ్య మైన బియ్యం పంపిణీ చేయాలన్నారు. ఆ విధంగా 2,3 నెలలు పంపిణీ చేస్తే తాను అభినందిస్తానని తెలిపారు. డబ్బు, అధికారంతో ఎమ్మెల్యే రాచమల్లు చేసే వ్యాఖ్యలకు ప్రజలే తగు గుణపాఠం చెబుతారని వివరించారు.

## టీకేఆర్, జీవనజ్యోతి విద్యా సంస్థల అక్రమ ఫీజుల దోపిడీని అరికట్టాలి

జమ్మలమడుగు, జూన్ 7, ప్రభాతవార్త:



జమ్మలమడుగు పట్టణంలో టీకేఆర్, జీవనజ్యోతి విద్యా సంస్థలు విద్యార్థుల నుంచి అక్రమ ఫీజు వసూలు చేస్తున్నారని వాటిని అరికట్టాల్సిన విద్యాశాఖాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నా రని సీపీఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ అన్నారు. స్థానిక ఎన్జీవో హోం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఉన్న జీవన జ్యోతి విద్యా సంస్థల యాజమాన్యం టీసీ పేరుతో, మార్కులిస్టుల పేరుతో ఒక్కొక్క సర్టిఫికెట్‌కు రూ.500 చొప్పున వసూలు చేస్తూ పదో తరగతి అయిపోయినా విద్యార్థుల నుంచి వసూలు చేయడం దుర్మార్గమన్నారు. కన్నెలూరుకు చెందిన ఆయేషాకు 505 మార్కులు వచ్చాయని ఆ అమ్మాయి తల్లిదండ్రుల అనుమతి లేకుండా ఫ్లెక్సీలో ఫొటో వేసి పబ్లిసిటీకి వాడుకోవడమే కాకుండా ఆ అమ్మాయికి సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం ఎంత వరకు సమంజస మన్నారు. ఎంఈవో చొరవతో తిరిగి యాజమాన్యం వారు విద్యార్థినికి సర్టిఫికెట్లు ఇచ్చారన్నారు. ప్రభుత్వాలు ఒక వైపు ఫీజుల ఛార్ట్ అతికించాలని చెబుతున్నా అటు ఉన్నతాధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నా రు. పట్టణంలో ఉన్న గౌతం మోడల్ స్కూలు, కార్పోరేట్ స్థాయిలో ఫీజులు వసూలు చేస్తూ చదువుకునే పరిస్థితి పోయి చదువును కొనే పరిస్థితి తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ప్రైవేటు పాఠశాల వద్ద ఫీజుల పట్టికను ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టకపోతే పట్టనంలో అన్ని సంఘాలను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామన్నారు.

## ప్రతి ఉద్యోగి సంస్థకు వినియోగదారులకు మధ్య వారధిగా ఉంటారు

సి.ఎం.డి.కె. సంతోష్‌రావు

మైదుకూరు జూన్ 7, ప్రభాతవార్త



క్షేత్రస్థాయిలో పనిచేసే ప్రతి ఉద్యోగి సంస్థకు వినియోగదారులకు మధ్య వారధిగా ఉంటారని కావున జవాబుదారీ తనంతో పని చేయాలని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సి.ఎం.డి.కె.సంతోష్ రావు సూచించారు. బుధవారం మైదుకూరు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మైదుకూరు విద్యుత్ డివిజన్లోని మైదుకూరు, కాజీపేట, చాపాడు, దువ్వూరు, పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన, బి కోడూరు, బద్వేల్, గోపవరం, బ్రహ్మంగారిమఠం, అట్లూరు మండలాల క్షేత్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు. క్షేత్రస్థాయి అధికారులను తాము సాధించిన అభి వృద్ధి గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించాలని తెలిపారు. అనంతరం సంతోషరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికారులు కేటాయించిన ప్రదేశాలలో ఉంటూ పనిచేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయి కావునా ప్రతి ఉద్యోగి కెటాయించిన ప్రాంతాలలో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకి పగటి పూట 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరాలో ఎటువంటి జాప్యం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. రైతులకు వ్యవసాయమునకు సంబంధించిన విద్యుత్ కొరకు ప్రతి యూనిట్‌కు అత్యధికంగా రూ "7:72 పైసలు ప్రభుత్వం చెల్లించి, ప్రభుత్వము రైతులకు ఉచితంగా విద్యుత్ ఇస్తుందని తెలిపారు. డిబిటి పథకం ద్వారా రైతుల కు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడమే కాకుండా సంస్థకు ప్రతి యూ నిట్ అకౌంటబిలిటీ లోకి వస్తుంది. ఈ డి.బి.టి పథకము నిర్వహించడానికి రైతులు వద్ద నుండి తీసుకోవలసిన బ్యాంకు వివరాలను వెంటనే తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉంటు, విద్యుత్ ప్రమా దాల నివారణ లక్ష్యంగా క్షేత్రస్థాయి అధికారులు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులు చేయాలని తెలిపారు. విద్యుత్ అంతరాయాలు మాట్లాడుతూ మైదుకూరు డివిజన్ పరిధిలో అత్యధికంగా విద్యుత్ బకాయిలు పేరకపోయి ఉన్నాయని వీటి వసూలు పై దృష్టి సారించాలని అధికారులకు తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులకు అంతరాయాలు లేని నాణ్యమైన నిరంతర 24గంటల విద్యుత్ సరఫరా అందించాలని ఆదేశించారు. వాలిపోయిన స్తంభాలను, లూజు లైన్లను ఎప్పటికప్పుడు సరిచేయాలని ఆదేశించారు. ట్రాన్స్ఫార్మర్ వైఫల్యాలను తగ్గించాలని పనులలో నాణ్యత ప్రమాణాలను విధిగా పాటించాలని అధికారు లకు తెలియజేశారు. సమావేశంలో దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ధర్మగ్నని, గురవయ్య,ఒ.యస్.డి యన్ శ్రీనివాసులు, వైయస్సార్ జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఎస్.రమణ, అకౌంట్ ఆఫీసర్ మధు,మైదుకూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.వి రామిరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఏ.ఈ లు, అకౌంట్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కెఎస్‌ఆర్‌యంలో క్రాష్ కోర్సు

కడప జూన్ 7, ప్రభాతవార్త

కెఎస్‌ఆర్‌యం ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం వారు 45 రోజుల క్రాస్ కోర్స్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వివిఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటి ఇంజనీరింగ్ చేరబోయే ఆశావహుల సౌకర్యార్థం ద్యార్థులకు సీ లాంగ్వేజ్, ఎంఎస్‌ఆఫీస్, ఐవర్క్ షాప్ వంటి కోర్సులపై 45 రోజులు పాటు క్రాష్ కోర్స్ నిర్వహిస్తున్నామని ఈ కోర్సు జూన్ 12వ తేదిన ప్రారంభమవుతుందని కోర్సు రిజిస్ట్రేషన్ ఫీజు రూ 1999 ఉంటుందని, విద్యార్థులకు కడప టౌన్ నుండి ఉదయం 10:00 గంటలకు కళాశాల ఉచిత బస్సు బయలు దేరుతుందని, కోర్స్ తరగతులు ఉ.11: 00 నుండి మధ్యాహ్నం 1 : 00 గంటల వరకు ఉంటాయని తెలుపుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాల్సిందిగా తెలియజేయడమైనది. విద్యార్థులు ఏవైనా సందేహాలు తెలుసు కొనుటకై కోర్సు సమన్వయకర్త డాక్టర్ వెంకటరమణ, శివ శేషులను ఈ క్రింది చరవాణి 9849777831,9398151350 నంబర్లను ద్వారా సంప్ర దించవలసినదిగా కోరడమైనది.

## మర్యాదపూర్వక కలయిక

కడప వైద్య విభాగం, జూన్ 6, ప్రభాతవార్త:



డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్‌గా నియ మితులైన జిల్లా సుదర్శన్‌రెడ్డిని ఆదివారం కడప డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఖదిరూన్ మరియు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుమారి పద్మావతి లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

## సింగపూర్ టౌన్‌షిప్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం..

కడప వైద్యవిభాగం, జూన్ 7, ప్రభాతవార్త:



ఎస్‌టీఎం సింగపూర్ టౌన్‌షిప్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఎస్‌టీఎం సింగపూర్ టౌన్‌షిప్ సోషియో కల్చరల్ అసోసియేషన్, అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. పర్యావరణాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. టౌన్ షిప్ గ్రౌండ్‌లో మొక్కలు నాటారు. అనంతరం ప్లాస్టిక్ వ్యర్థాలను ఏరివేశారు. ఈకార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, రమణయ్య, రిటైర్డ్ ఫారెస్ట్ కన్జర్వేటర్ రామమోహన్‌రెడ్డి, రాఘవరెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఓబులేసు, మామిళ్లపల్లె సచివాలయం సిబ్బంది, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, రిమ్స్ మెడికల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నరేన్ రామాంజిరెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ పుత్తా చైతన్యరెడ్డి

కమలాపురం, జూన్ 7, ప్రభాతవార్త:



కమలాపురంలో అండర్ డ్రైనేజీ పనులు ఇప్పటికీ పూర్తి కాలేదని ఇది నిజం కాదా అని నరేన్ రామాంజిరెడ్డిని టీడీపీ యువ నేత పుత్తా చైతన్యరెడ్డి ప్రశ్నించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యేకి ఏ కాంట్రాక్టు వర్కులో అయినా పర్సంటేజీ ఇవ్వాల్సిందే అన్నారు. సర్వారాయ సాగర్ ప్రాజెక్టు నుంచి మీ భారతి సిమెంటుకు అక్రమంగా నీళ్లు తీసుకెళ్లడం నిజం కాదా అన్నారు. వి.ఎన్.పల్లె మండలం ఇందుకూరు వద్ద రైతుల నుంచి అన్యా యంగా భూములు లాక్కున్న చరిత్ర మీదే అని గుర్తు చేశారు. కొప్పర్తిలో ఇప్పటికీ ఒక్క పరిశ్రమ కూడా తెప్పించలేకపోవడమే మీ చేతకాని తనమన్నారు. మా నాయకుడు లోకేష్‌బాబు మీ నాయకుడిలాగా ప్రతి శుక్రవారం పాదయాత్రకు విరామం ప్రకటించే నాయకుడు కాదన్నారు. వైసీపీ కేవలం రంగులు వేయడం తప్ప అభివృద్ధి ఎక్కడని నిల దీశారు. ఉన్న పాఠశాలలను మూసేయడం అభివృద్ధి కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాఘవరెడ్డి, ఆసుపత్రి మాజీ చైర్మన్ జంపాల నరసిం హారెడ్డి, గోపాల్ యాదవ్, రామసుబ్బారెడ్డి, రైతు నాయకుడు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## వైయస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి సహకరిస్తాం

వైవీయూ విసి సుధాకర్

ప్రొద్దుటూరు అర్బన్ జూన్ 7, ప్రభాతవార్త



వైఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి వైవి యూనివర్సిటీ తరపున అన్ని రకాలుగా సహకరిస్తామని యోగి వేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ చింతా సుధాకర్ పేర్కొన్నారు. స్థానిక కొర్రపాడు రోడ్డులోని వైఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలను బుధవారం ఆయన సందర్శించారు. కళాశాలలోని ల్యాబొరేటరీలతో పాటు లైబ్రరీ ని పరిశీలించి ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు, కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది విసి సుధాకర్‌ను సత్కరించారు.

## ప్రతి గ్రామానికి రక్షిత మంచినీటిని అందించడమే ప్రభుత్వ ధ్యేయం

– ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



గాలివీడు, జూన్ 07ప్రభాతవార్త:

వెలిగల్లు నీటి పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. తూముకుంట గ్రామంలో సిఎస్‌ఆర్ నిధులతో పూర్తయిన వెలిగల్లు నీటి పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి కృషితో రూ.4.30 కోట్లతో ప్యార ఒపల్లె, గుండ్ల చెరువు, నూలివీడు, వెలిగల్లు, తూముకుంట గ్రామాల్లో వెలిగల్లు నీటి పథకం ద్వారా శాశ్విత త్రాగునీటి సమస్యకు పరిష్కారం కావడంపై ఆయా గ్రామాల్లోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా పాలేటమ్మ గ్రామోత్సవం

చిన్నమండెం, జూన్ 07ప్రభాతవార్త:



మండల పరిధిలోని పడమటికోన గ్రామం బోడిరెడ్డిగారిపల్లెలో నూతనంగా నిర్మించిన పాలేటమ్మ ఆలయంలో టిడిపి నియోజకవర్గ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాల్లో భాగంగా బుధవారం పాలేటమ్మ గ్రామోత్సవం గ్రామస్తులు అత్యంత ఘనంగా నిర్వహించారు. భాజా బజంత్రీలు, మేళ తాళాల బాణ సంచాలల మధ్య ఊరేగింపు సాగింది. అమ్మవారికి ప్రజలు నీరాజనాలు పలికారు. కొబ్బరి కాయలుకొట్టి మొక్కుకొన్నారు. గురువారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ప్రజలు తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో వేలాదిగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## టీడీపీ మిషన్ రాయలసీమ ఒక ప్రహసనం

వేంపల్లె, జూన్ 7, ప్రభాతవార్త :



టీడీపీ మిషన్ రాయలసీమ ఒక ప్రహసనం, మోసం, హాస్యాస్పదమని మాజీ రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసి రెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ గురించి మాట్లాడే నైతికహక్కు, రాయలసీమ అనే పదాన్ని ఉచ్చరించే అర్హత టీడీపీ, వైకాపా, బీజేపీలకు లేదన్నారు. రాయలసీమకు బీజేపీ ఒక శనిగ్రహం, టీడీపీ, వైసీపీలు రాహుకేతువులుగా దాపురించాయని విరుచుకుపడ్డారు. బీజేపీ చేతిలో బాబు, జగన్, పవన్‌లు కీలు బొమ్మలు, అన్నారు. బి అంటే బాబు, జే అంటే జగన్, పీ అంటే పవన్‌లాగ మారాయని ఆయన ఎద్దేవా చేశారు.

## నీటి సమస్య చూసి చలించి పోయిన రాముడు

– సొంత నిధులతో బోరు



చిన్నమండెం, జూన్ 07ప్రభాతవార్త:

ప్రస్తుత సమాజంలో ప్రజల సమస్యలు, ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీలు ఇచ్చే నాయకులు ఉన్నారు. అయితే రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువనాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజల సమస్యలను గుర్తించి అత్యవసరమైన వాటిని తన సొంత నిధులతో పరిష్కారానికి ముందు ఉండడం జరుగుతున్నది. అందులో భాగంగా చిన్నమండెం మండలం కలిబండ గ్రామంలో బుధవారం రాంప్రసాద్‌రెడ్డి పర్యటించినప్పుడు అక్కడ ప్రజలు తాగునీటికి పడుతున్న ఇక్కట్లను, ఇబ్బందులను స్వయంగా చూసి చలించి పోయారు. అక్కడ ప్రజలు తాగునీటి సమస్య తమ గ్రామంలో ఉందని అనేకమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పరిష్కరించలేదని రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. రాంప్రసాద్‌రెడ్డి వెంటనే తన సొంత నిధులతో బోర్ బండి పిలిపించి ఆయన దగ్గరుండి బోర్ వేయించారు. బోరుకు అవసరమైన మోటర్ వాటర్ ట్యా ంకు తదితర సామాగ్రికి తన సొంత నిధులే ఇవ్వనున ్నట్లు ప్రజలకు తెలియజేశారు. సమస్యను పరిష్కరించడంతో గ్రామ ప్రజలు రాంప్రసాద్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, అభిమానులు, తెలుగుదేశం కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


## ఉద్యోగ బాంధవుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



పులివెందుల రూరల్, జూన్ 7, ప్రభాతవార్త :

ఉద్యోగ బాంధవుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి అన్నారు. బుధవారం కేబినెట్‌లో ఉద్యోగులకు మేలు జరిగేలా నిర్ణయం తీసుకోవడం పట్ల పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేకు కోశారు.

## విరేచనాల పట్ల జాగ్రత్తలు వహించాలి



వేంపల్లె, జూన్ 7, ప్రభాతవార్త :

తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాళ్లపల్లె సచివాలయంలో బుధవారం నీళ్ల విరేచనాల నివారణ పక్షోత్సవ కార్యక్రమంపై ప్రజలకు హెల్త్ ఎడ్యుకేటరు షఫివున్నీసాబేగం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్లలోపు పిల్లల మరణాలు ఐదు నుండి 7శాతం నీళ్ల విరేచనాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. తల్లులకు నీళ్ల విరేచనాలు ఉన్నా పిల్లలకు ఉండే లక్షణాలు, కలిగే దుష్పరిణాలమాల గురించి వివరించారు. ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ ప్రాముఖ్యత, ఓఆర్ఎస్ ద్రావణం తయారీ విధానం నుండి, చేతుల శుభ్రత గురించి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి, మహిళ పోలీసు ఆయిషా, సుజాత, తల్లులు పాల్గొన్నారు.

## డ్రిప్ పరికరాలను సద్వినియోగం చేసుకోండి


పులివెందుల, జూన్ 7, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న డ్రిప్ పరికరాలను రైతు సోదరులందరు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎంఐపీ ఓఎస్డీ రమేష్‌నాయుడు, ఏపీఎంఐపీ పీడీ రవీంద్రనాథరెడ్డిలు తెలిపారు. బుధవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లె సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా అందిస్తున్న డ్రిప్ పరికరాలను ఏపీఎంఐపీ ఓఎస్డీ రమేష్ నాయుడు, పీడీ రవీంద్రనాథరెడ్డి, ఏపీడీ మురళీమోహన్‌రెడ్డి, ఉద్యాన అధికారి రాఘవేంద్రారెడ్డి, ఎంఐవో నాగేష్‌లు పరిశీలించారు. రైతు సోదరులు తోటలలో ఏర్పాటు చేసుకున్న డ్రిప్ పరికరాలను వారు పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. రైతు భరోసా కేంద్రాల వద్ద వీఏఏ, వీహెచ్ఏల వద్ద బిందు, తుంపర పరికరాల కోసం దరఖాస్తులు చేసుకున్న రైతులకు యుద్ధ ప్రాతిపదికన డ్రిప్ పరికరాలను అందిస్తామని ఏపీఎంఐపీ అధికారులు తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ అమలు చేయడం వలన 40శాతం వరకు ఖర్చు ఆదా అవుతుందన్నారు. ప్రతిఒక్కరు తప్పకుండా రైతు భరోసా కేంద్రం వద్ద డ్రిప్ పరికరాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. చీనీ, పత్తి రైతులకు సలహాలు ఇచ్చారు.

## పశువులకు మెరుగైన వైద్యసేవలు

దువ్వూరు, జూన్ 7, ప్రభాతవార్త:



పశుసంవర్ధకశాఖ పరిధిలో ఉన్న ఆర్‌బీకేల్లో పశువైద్య సహాయకులతో మెరుగైన వైద్య సేవలు పశువులకు అందేలా చూస్తామని కానగూడూరు పశువైద్యాధికారి శ్రీహరి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్నసింగనపల్లె రైతు భరోసా కేంద్రంలో ఉన్న పశువైద్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ జరుగుతున్న చికిత్సలు, రికార్డులు తనిఖీ చేశారు. పశువిజ్ఞాన పడి కార్యక్రమంలో భాగంగా పశువులకు ఏదైనా జబ్బులు వచ్చిన వెంటనే అందుకు సంబంధించిన మందులు అందివ్వాలన్నారు. శాస్త్రీయ పద్ధతులు, సన్నజీవాలు, జీవాల సంఖ్య పెంపు, మెరుగైన మెళకువలు వాటి గురించి పశు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకుడు రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## 9న రాయచోటి నియోజకవర్గం టిడిపి విస్తృత స్థాయి సమావేశం



రాయచోటి, జూన్ 07ప్రభాతవార్త:

రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఈనెల 9న బోస్‌నగర్‌లోని నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరుగుతుందని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. నూతన పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్‌కు అభివృద్ధికి చంద్రబాబు గ్యారెంటి అనే అంశం, మహిళలకు, రైతులకు, యువతకు వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి పేదప్రజలను ధనికులుగా మార్చడానికి చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన తొలి మేనిఫెస్టోపై చర్చ జరుగుతుందన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నియోజకవర్గ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు జడ్పీటిసిలు, మాజీ సర్పంచ్‌లు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు హాజరుకావాలని కోరారు.

## కొరముట్ల రాజకీయ జీవితంలో మరింతగా రాణించాలి

పాటూరు శ్రీనివాసులరెడ్డి

చిట్వేలి, జూన్ 7 ప్రభాతవార్త



ప్రభుత్వ విప్, రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు రాజకీయ జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని, మరెన్నో రాజకీయ పదవులు అందుకోవాలని రైల్వేకోడూరు నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు, క్లాస్-1 కాంట్రాక్టర్ పాటూరు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొరముట్ల శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా విదేశి పర్యటన(లండన్)లో ఉన్న ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు తాను అన్నారు. ఈ సందర్భంగా పాటూరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ పలుమార్లు శాసనసభ్యులుగా విజయాన్ని పొంది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆప్తుడుగా ఉంటూ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం ప్రతినిత్యం పాటుపడే నాయకుడు కొరముట్ల అని అన్నారు. సౌమ్యుడు, వివాద రహితుడు, అందరివాడుగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రజాదరణ పొందడం హర్షణీయమని అన్నారు.

## మినీ బస్సు బోల్తా – తృటిలో తప్పిన ప్రమాదం

దువ్వూరు, జూన్ 7, ప్రభాతవార్త:



మండల పరిధిలోని దువ్వూరు - గుడిపాడు మధ్యలో కడప - కర్నూలు జాతీయ రహదారి బుధవారం మినీ బసఉ్స అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాద ఘటనలో ఎవరూ గాయపడలేదు. తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు హైదరాబాదు నుంచి కాణిపాకం వెళ్తున్న ఓ ప్రైవేటు మినీ బస్సు విజయలక్ష్మీ గోదాము వద్ద అదుపు తప్పి బోల్తా పడింది. ఆ సమయంలో వంక ప్రదేశంలో ఎత్తుగా మట్టి ఉండడంతో రెండో పల్టీ కొట్టలేక నిలిచింది. దీంతో ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాలేదగు. సమీపంలోని కూలీలు, ప్రజలు వచ్చి బస్సు అద్దాలు పగలగొట్టి ప్రయాణికులను బయటకు తీశారు. స్వల్ప గాయాలు కావడంతో ఊపిరిపీల్చుకున్నారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై రాఘవేంద్రరెడ్డి పరిశీలించారు.

## ఘనంగా గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమం

పెండ్లిమర్రి, జూన్ 7, ప్రభాతవార్త:



గడప గడపకు ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ఆరవేటిపల్లె, బుడ్డాయపల్లె గ్రామాల్లో కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అని ప్రతి ఇంటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. జగన్న పక్కా గృహాలు, పింఛన్లు, వైఎస్ఆర్ ఆసరా, వసతి దీవెన తదితర పథకాల గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో ప్రతి కుటుంబం ఎంత మేరా లబ్ధి పొందారని అడిగి తెలుసుకున్నారు. గడప గడపలో ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, తహసీల్దార్ ఉదయ్‌బాస్కర్ రాజు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పనులను పరిశీలించిన కేంద్ర నోడల్ అధికారులు



రైల్వేకోడూరు రూరల్, జూన్ 7 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలోని చియ్యవరం, కోడూరు పట్టణంలోని గుంజన ఏరు సమీపంలో జరిగిన ఉపాధిహామి పనులను మంగళవారం కేంద్ర మంత్రిత్వ జలశక్తి అభియాన్ నోడల్ అధికారులు ప్రకాశ్ కిచ్చి ఆతర్వపవార్, పిఆర్‌డి కమిషనర్ శివప్రసాద్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు మండలంలో ఉపాధిహామి పనులు ఎంతో ఉన్నతంగా ఉన్నాయని, ఉపాధిహామి సిబ్బందిని వారు అభినందించారు. అదేవిధంగా మండలంలో నీటి సంరక్షణకు అమృత సరోవర్ పథకం ద్వారా చియ్యవరంలో చక్కటి పనులు ఎంతో ఉన్నతంగా ఉన్నాయని, ఇదే విధానాన్ని కూలీలకు పనులు కల్పించాలని వారు ఆకాంక్షించారు. ముఖ్యంగా వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కూలీలకు మెరుగైన వసతులను కూడా ఏర్పాటు చేయాలని పిడి మద్దిలేటిని ఆదేశించారు. ఎట్టకేలకు ఉపాధిహామి పనుల పట్ల కేంద్ర మంత్రిత్వ జలశక్తి అభియాన్ నోడల్ అధికారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు ఎపిఒ కోటపాటి ఉమామహేశ్వర్‌రావు, ఉపాధిహామి సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎండీసీలో జీఎస్టీల ఎగవేతలు

– ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం

– అగమ్యగోచరంగా మారిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీవితాలు

ఓబులవారిపల్లె, జూన్ 7, ప్రభాతవార్త:

ఏపీఎండీసీ సంస్థ పేరు వినగానే భారతదేశంలోని కోట్లాది రూపాయల లాభాల బాటలో ఉండాలని అభిప్రాయాలు ప్రతి ఒక్కరినీ రేకెత్తిస్తూ ఉంటుంది. అయితే ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండీసీ పరిధిలో కొందరు కాంట్రాక్టర్లు ఔట్‌సోర్సింగ్ సంబంధించి ఉద్యోగులకు నెల నెలా వేతనాలు రూపంలో కట్టాల్సిన జీఎస్టీలు రూ.86లక్షలు ప్రభుత్వానికి చెల్లించకుండా పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయం ఆ నోటా, ఈ నోటా పడి తెలియడంతో అధికారులు ఆరాటం అర్థంకాకుండాపోతోంది. ఏది ఏమైనా 16 నెలలుగా ఎస్‌డీఎస్ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్టరు మరియు మరో ఇద్దరు కాంట్రాక్టర్లు అని వారి కారణాల వల్ల జీఎస్టీ ప్రభుత్వానికి చెల్లించకపోవడంతో ఆ ఔట్‌సోర్సిం గ్ ఉద్యోగులు వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో పాటు వారి జీవితాలు అగమ్యగోచరంగా మారాయని చెప్పవచ్చు. ఏది ఏమైనా పేరుకుపోతున్న బకాయిలు వెరసి కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో కొంత మంది ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారనే విమర్శలు లేకపోలేదు. ప్రధాన కార్యాలయం విజయవాడలో కూడా ఇదే తంతు నడుస్తోందని గుసగుసలు వినిపిస్తున్నాయి. బడా బాబు, నాయకులు కోట్లాది రూపాయలు జీఎస్టీలు చెల్లించలేదని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు బాధ్యతాయుతంగా విధులు చేపట్టి ఎక్కడ తప్పులు దొర్లకుండా విధులు పట్ల అంకిత భావంతో పనిచేస్తే సంస్థలో ఇలాంటి జీఎస్టీ కుంభకోణాలు జరగవని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌ను కలిసిన సంఘమిత్ర అధ్యక్షులు

బద్వేలు అర్బన్, జూన్ 07 ప్రభాతవార్త :



కడప జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కె.సరస్వతిని బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో సంఘమిత్ర స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సొద్దల పెంచలయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి వారికి అభినందనలు తెలియజేశారు. అనంతరం సంఘమిత్ర అధ్యక్షులు సొద్దల పెంచలయ్య మాట్లాడుతూ సాంఘీక సంక్షేమ శాఖ వసతిగృహంలో చదువుతున ్న పిల్లలకు నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు ఎప్పటికప్పుడు ప్రభుత్వం సూచనల మేరకు ఆహారాన్ని ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలన్నారు. వసతిగృహంలో ఉన్న విద్యార్థులకు అవసరమైన మౌళిక సదుపాయాలను కూడా కల్పించే విధంగా కృషి చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన రాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సంగటి మనోహర్, మానవ హక్కుల వేదిక న్యాయవాది అమీన్ పీరా, మాల మహానాడు అధ్యక్షులు చంద్రబాబుతో పాటు పలువురు జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఆకేపాడు హైస్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దాలి


జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాధ్‌రెడ్డి

రాజంపేట అర్బన్, జూన్ 7 ప్రభాతవార్త



మండలంలోని ఆకేపాడు హైస్కూల్‌ను ఆదర్శంగా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలని జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధ వారం ఆకేపాడు హైస్కూల్లో జరుగుతున్న నాడు నేడు అభివృద్ధి పనులను ఆయన వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకేపాటి మురళితో కలిసి పరిశీలించారు. హైస్కూల్లో మౌళిక సదుపాయాలు, ఇంటర్నల్ రోడ్లు చూస్తూనే ఆకట్టుకునేలా ఉన్నాయని కితాబిచ్చారు. అభివృద్ధి పనులను మురళి జడ్‌పి ఛైర్మన్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైకాపా నేతలు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో బద్వేలు ఆర్యవైశ్య మహిళలు



బద్వేలు అర్బన్, జూన్ 07 ప్రభాతవార్త :

కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమలలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో సేవ చేయుట కొరకు బద్వేలు నుండి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు సతీమణి కుప్పం శర్వాణి, సెక్రటరి కొలిశె ట్టి నాగరాజా సతీమణి కొలిశెట్టి సుధ, తోటంశెట్టి శేషగిరి సతీమణి ధనలక్ష్మి, నేలపాటి గోవిందయ్య కోడళ్లు, ఒలేటి శంకరయ్య సతీమణి ప్రసన్న, మడియాల కళావతి, హైదరాబాదు నుండి ఊటుకూరు అనిత కుమారితో పాటు పలువురు ఆర్యవైశ్య మహిళలు మంగళవా రం తెల్లవారుజామున బద్వేలు నుండి తిరుమలకు ప్రత్యేక వాహనంలో బయల్దేరి వెళ్ళారు. శ్రీవారి సన్నిధిలో స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేయుచున్న భక్తుల సౌకర్యార్థం వారికి సేవ చేసేందుకు బద్వేలు నుండి పలువురు ఆర్యవైశ్య మహిళలు బయల్దేరి వెళ్ళడం జరిగిందని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, సెక్రటరి నాగరాజా తెలియజేశారు. శ్రీవారి సన్నిధిలో వారం రోజులు సేవ చేసుకొని స్వామివారి అనుగ్రహం, కరుణ కటాక్షాలు పొందాలని వారు ఆకాంక్షించారు. మరి కొందరు ఆర్యవైశ్య భక్తులు కూడా శ్రీవారి సేవ చేసుకునేందుకు వెళ్ళేందుకు ముందుకు పోవాలని వారు తెలిపారు.

## దాతల సేవలు అభినందనీయం

బద్వేలు అర్బన్, జూన్ 07 ప్రభాతవార్త :

వేసవి కాలం ప్రారంభం నుండి నేటి వరకూ రెండు చలివేంద్రాల వద్ద దాతల సహకారంతో ప్రజలకు మజ్జిగ వితరణ చేయడమే కాకుండా ప్రతి రోజూ నిరంతరాయంగా దాతల సహకారంతో మజ్జిగ వితరణ చేపట్టడం సంతోషకరం అని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, ముచ్చర్ల సత్యనారాయణ అన్నారు. బుధవారం మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద కీ॥శే॥ తులసి వెంకట మస్తానయ్య ద్వితీయ వర్ధంతి పురస్కరించుకొని ప్రజలకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యులు తులసి వెంకట శివతేజ, సతీమణి హారిక ప్రియా కుటుంబ సభ్యుల సహకారంతో మజ్జిగ వితరణ చేయడం సంతోషకరం అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి రోజూ మజ్జిగ వితరణ కార్యక్రమం చేపడుతూ ప్రజల దాహార్తి తీర్చడం ఎంతో సంతోషకరం అన్నారు. దాతల సహాయ సహకారాలతో ఎటువంటి సేవా కార్యక్రమాలైనా చేయవచ్చన్నారు. కీ॥శే॥ తులసి వెంకట మస్తానయ్య వర్ధంతి సందర్భంగా అన్నదానం, మజ్జిగ వితరణ చేపట్టడం అభినందనీయమని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉరిమి నాగేంద్రతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా ఉద్యోగ నియామక పత్రాలు, సర్టిఫికేట్లు ప్రధానం


రాయచోటి, జూన్ 7, ప్రభాతవార్త:



యువతీ, యువకులు నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ఉపాధి పొంది తమ కుటుంబానికి ఆసరాగా నిలవాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో... స్థానిక రాయచోటి లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ లో 30 మంది నిరుద్యోగ యువతీ, యువకులకు మూడు నెలల పాటు ఉచిత శిక్షణలు ఇవ్వటం జరిగింది. ఈ 30మందికి జనరల్ డ్యూటీ అసిస్టెంట్ కోర్సుల యందు శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ మూడు నెలల శిక్షణ కాలంలో 45 రోజుల పాటు క్లాస్ రూమ్ తరగతులు నిర్వహించగా.. మిగిలిన 45 రోజుల పాటు రాయచోటిలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ శిక్షణలు పూర్తి అయిన సందర్భంగా బుధవారం నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు డిఆర్డిఏ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని తన చాంబర్లో శిక్షణ పొందినవారికి సర్టిఫికెట్స్ మరియు నియామక పత్రాలను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతీ , యువకులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం చూడకుండా సాంకేతిక విద్య ద్వారా ఉపాధి పొందేందుకు కృషి చేయాలనీ తెలియజేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న 30 మందికి హైదరాబాద్ లోని కిమ్స్ హాస్పిటల్లో నెలకు రూ.18000 వేల రూపాయల జీతంతో ఉద్యోగ అవకాశం కల్పించటం జరిగిందన్నారు. శిక్షణ పొందిన వారు మాట్లాడుతూ... జిల్లాలో స్కిల్ హబ్ లు ఏర్పాటు చేసి ఎంతో మంది నిరుద్యోగ యువతీ, యువకులకు నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న జిల్లా కలెక్టర్‌కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహమద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, డిఆర్డిఏ పిడి సత్యనారాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ శివశంకర, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారికి సహస్ర దీపాలంకరణ సేవ

బద్వేలు రూరల్, జూన్ 07 ప్రభాతవార్త :



మండల పరిధిలోని అనంత రాజపురం (లక్ష్మీపాళెం) గ్రామంలో వెలసి వున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం వేకువజాము నుండే సుప్రభాత సేవ వేద మంత్రోచ్చరణలతో స్వామివారికి పంచగవ్యము, యాగశాల ఆరాధన, ఆధిదేవతా, గరుడ, అనంత, ఆంజనేయ దేవతా మూలమంత్ర హోమం, చక్రాబ్జ మండల ఆరాధన, చక్రాబ్జ మండల హోమము, సేవాకాలం కార్యక్రమాలతో పాటు మంగళహారతి, సహస్ర దీపాలంకరణ సేవ, శాతుమరై మహా మంగళహారతి కార్యక్రమాలు కన్నుల పండువగా నిర్వహించడం జరిగింది. అలాగే నేడు జరగబోవు శ్రీశ్రీశ్రీ తిరుకళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి వేకువజాము నుండే స్వామివారికి సుప్రభాత సేవతో పాటు పలు రకాల ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఈవో శివయ్య, ట్రస్ట్‌బోర్డు ఛైర్మెన్ మెంటా అశోక్ కుమార్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తెలియజేశారు. స్వామివారికి పలువురు భక్తులు విచ్చేసి స్వామివారి కార్యక్రమాలను తిలకించారు. అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులందరికీ తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## చిన్న వ్యాపారం చేసుకుంటున్నవారిపై కక్ష్య సాధింపు

అధికార బలం.. ఆర్థిక బలంతో హెచ్చరికలు

పోలీసులు నేరుగా రంగప్రవేశం : ఖాళీ చేయాలంటూ హుకుం జారీ

నందలూరు, జూన్ 7 ప్రభాతవార్త



నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ పంచాయతిలోని అరవపల్లె బస్టాం డు నుండి రైల్వేస్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో విజయభాస్కర్ సినిమా హాలు ఎదురుగా గత 30 సంవత్సరా లుగా చిన్న మాంసం దుకాణం పెట్టుకొని తమ కుటుంబాన్ని నెట్టుకొని వస్తున్న సయ్యద్ రియాజ్ బాషా కుటుంబం ఉంది. వారు చాలా సంవత్సరాలుగా అక్కడ ఉండి చిన్న వ్యాపారం చేసుకుంటున్నాడు. ఆ దుకాణం వెనుక ఒక నివాసం ఉండే ఇల్లు ఉంది. ఈ మధ్యకాలంలో ఆ ఇంటిని కొత్తవారు కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన వ్యక్తి నుండి అక్కడ చిన్న కొట్టు పెట్టి వ్యాపార కలాపాలు చేసుకుంటున్న రియాజ్‌బాషాను ఖాళీ చేయాలని వారివద్ద ఉన్న అధికారబలం, ఆర్థికబలంతో బెదిరింపులకు గురిచేయమేగాకుండా స్థానికంగా ఉన్న పోలీసుస్టేష న్‌లో ఫిర్యాదు చేసి వారినుండి కూడా బెదిరింపులకు గురి చేస్తున్నారని అక్కడ దుకాణ యజమాని కన్నీరు మున్నీరవుతున్నాడు. పంచాయతి అధికారి తాను చేసుకుంటున్న వ్యాపారానికి ఎటువంటి ఇబ్బందులు లేవని, ఏదైనా ఉంటే మీ అంతట మీరే తీసివేయాలని ఇచ్చిన సర్టిఫికెట్ ఉన్నప్పటికి పోలీసులు వచ్చి స్థలా న్ని ఖాళీ చేస్తావా లేక మీపై కేసు నమోదు చేయమంటావా అని బెదిరింపులకు గురిచేశారని బాధితుడు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురై తమకు జీవనోపాది ఈ దుకాణం వల్లే అని, అది లేకుంటే తమ కుటుంబ సభ్యులందరం కలిసి ఆత్మహత్య చేసుకోవడం తప్ప వేరే మార్గం లేదని అంటున్నారు. ఈ వ్యాపారం లేకుంటే తాము ఆకలి పస్తులతో చనిపోవడం తప్ప వేరే మార్గం లేదని అంటున్నారు. ఇదేవిషయాన్ని స్థానిక ఎస్ఐ చెన్నకేశవను వివరణ కోరగా మేము ఎవరికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని, మాపని మేము చేసుకుంటు న్నామనడం చూస్తుంటే సమస్య ఎంత జఠిలమైనదో అర్థమవుతున్నది. ఈ మార్గలంలో ఉన్న 12 కాలువలపై శాశ్వత నిర్మాణాలు చేసుకుని వ్యాపారాలు చేస్తున్నప్పటికి వారిపైన స్పందించేందుకు ఏ అధికారి కాని, నాయకులు కాని ముందుకు రారు. చాని చిన్నవ్యాపారులు బండ్లపై చేసుకుంటున్నవటువంటి వారిపైన మాత్రం వెంటనే చర్యలు తీసుకునేందుకు ముందుకు రావడం చూస్తుంటే పరిస్థితులు ఎంత తీవ్రంగా ఉన్నాయో అర్థమవుతోంది. దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### 30 ఏళ్లుగా ఈ వ్యాపారంలో ఉన్నాను

నాపేరు సయ్యద్ రియాజ్‌బాషా. నేను గత 30 సంవత్సరాలుగా బండిమీద మాంసం విక్రయించి వ్యాపారం చేసుకుంటున్నా. మా కుటుంబాన్ని పోషించుకుంటూ ఉన్నాను. ఇంతవరకు ఎప్పుడూ లేని ఇబ్బందులు ఇప్పుడు కల్పిస్తున్నారు. ఈ ప్రదేశంలో ఇల్లు కొనటువంటి సాయి అనేవ్యక్తి పోలీసుల ద్వారా తనపై బెదిరింపులకు గురి చేస్తున్నారు. దీనిపై తనకు న్యాయం చేయాలి.